ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేషిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

WEDNUSDAY 07TH JANUARY 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 278 COST : 3\- KHAMMAM, TELANGANA

బుధవారం 07 జనవరి 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 278 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## చిరు కాలికి సర్జరీ అంటూ పుకార్లు

**అలాంటిదేమీ లేదని సంకేతం ఇచ్చిన నిర్మాతలు**

హైదరాబాద్,జనవరి6 అగ్ర కథానాయకుడు చిరంజీవికి శస్త్ర చికిత్స జరిగిందంటూ వస్తున్న వార్తలపై 'మన శంకరవరప్రసాద్‌గారు' నిర్మాతలు సుస్మిత, సాహు గారపాటి మాట్లాడారు. 'దీనిపై ఎలా మాట్లాడాలో తెలియదు. ప్రస్తుతానికి ఎలాంటి కామెంట్ చేయను' అంటూ సుస్మిత సమాధానం దాటవేశారు. చిత్ర ప్రమోషన్స్‌లో భాగంగా నిర్మాతలిద్దరూ విలేకరులతో ముచ్చటించారు. బుధవారం జరిగే ప్రీరిలీజ్ ఈవెంట్‌తో పాటు, సినిమా ప్రమోషన్స్, ఇంటర్వ్యూలకు చిరంజీవి, వెంకటేశ్ ఇద్దరూ హాజరవుతారని వెల్లడించారు. చిరంజీవికి ఇటీవల సర్జరీ జరిగిందట నిజమేనా? అని అడగ్గా, సుస్మిత పైవిధంగా స్పందించారు. 'చిరంజీవి గారు పోస్ట్ ప్రొడక్షన్ పనిలో బిజీగా ఉన్నారు.

# హిల్ట్ పాలసీతో 10,776 కోట్ల ఆదాయం

- హైదరాబాద్‌ను, రాష్ట్రాన్ని కాపాడుకోవడానికే ఈ విధానం.. ప్రతిపక్షలు విషం కక్కడం మానుకోవాలి
- తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్‌ను సభలో ప్రవేశపెట్టిన భట్టి



హైదరాబాద్, జనవరి 6 (అక్షరం న్యూస్)

రాష్ట్రాన్ని, హైదరాబాద్‌ను కాపాడుకోవడానికే 'హిల్ట్' పాలసీని తీసుకొచ్చామని.. రాష్ట్రానికి రూ.10,776కోట్ల ఆదాయం వచ్చేలా ఆ విధానాన్ని రూపొందించామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు. మంగళవారం శాసనసభలో 'హైదరాబాద్ పారిశ్రామిక భూ బదలాయింపు' విధానంపై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రానికి ఆదాయం తీసుకువచ్చే హిల్ట్ విధానంపై ప్రతిపక్షలు విషం కక్కడం మానుకోవాలని హితవు పలికారు. ఈ పాలసీ లేకపోతే కన్వర్షన్‌కు ఎకరానికి రూ.12 లక్షలు మాత్రమే ఆదాయం వచ్చేదని.. కానీ దీని ద్వారా ప్రభుత్వానికి ఎకరానికి రూ.7 కోట్ల దాకా ఆదాయం వస్తుందని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం తీసుకువచ్చిన గ్రిడ్, ఫ్రీ హోల్డ్ పాలసీ ద్వారా కేవలం రూ.574 కోట్ల ఆదాయమే వచ్చిందని, నూతన పాలసీతో అది అమాంతం పెరుగుతుందని పేర్కొన్నారు. హిల్ట్ విషయంలో ఏ అనుమానాలు ఉన్నా నివృత్తి చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. దీనిపై ఎవరికైనా అనుమానం ఉంటే ప్రభుత్వానికి లేఖ రాయొచ్చని.. 2014 నుంచి ప్రస్తుత హిల్ట్ పాలసీ వరకు ఏ ఏజన్సీ ద్వారానైనా ఎలాంటి విచారణకైనా ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. కాలుష్యాన్ని తగ్గించేందుకు డీజీల్ బస్సులను హైదరాబాద్ ఆవలికి తరలిస్తూ వాటి స్థానంలో ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెడుతున్నామని, అలాగే కాలుష్య కారక పరిశ్రమలను ఔటర్ అవతలివైపునకు తరలిస్తున్నామని తెలిపారు. పరిశ్రమలున్న భూములపై హక్కులన్నీ ఆయా యాజమాన్యాలవేనని, వాటిపై ప్రభుత్వానికి ఎటువంటి హక్కూ లేదని ఆయన తేల్చిచెప్పారు. అలాగే.. మంగళవారం శాసనసభలో 'తెలంగాణ రైజింగ్-2047' లక్ష్యలపై జరిగిన స్వల్పకాలిక చర్చ సందర్భంగా ఆయన విజన్ డాక్యుమెంట్‌ను సభలో ప్రవేశపెట్టారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధికే తమ ప్రభుత్వం క్యూర్, ప్యూర్, రేర్ విధానాన్ని అనుసరించనుందని స్పష్టం చేశారు.

ఆ విధానం ద్వారా 2047 నాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 3 ట్రిలియన్ డాలర్ల స్థాయికి తీస్కుళ్లడమే లక్ష్యమని చెప్పారు. ప్రస్తుతమున్న ఆర్థిక విధానాలతో ముందుళితే 2047నాటికి సహజంగానే 1.2 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదుగు తామని ఆర్థికవేత్తలు చెబుతున్నారని, కానీ ప్రతి రైతును, దళితుడిని, గిరిజనుడినీ, మహిళను అభివృద్ధిలోకి తీసుకురావాలంటే ఇది సరిపోదని చెప్పారు. అందుకే 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలిపారు. అందులో భాగంగా ప్రాజెక్టుల ఏర్పాటుకు కొత్త ప్రాదేశిక భౌగోళిక హద్దులు ఏర్పాటు చేశామన్నారు. కోర్ అర్బన్ రీజియన్

➢ మిగతా 2వ పేజిలో..



# సామాజిక తెలంగాణకై కలిసి నడుద్దాం

- తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడే పార్టీ కావాలి
- జాగృతి విస్తృత స్థాయి సమావేశంలో కవిత
- రాజకీయ పార్టీ ఏర్పాటు దిశగా అడుగులు

## ఎమ్మెల్సీ కవిత రాజీనామాకు ఆమోదం

హైదరాబాద్, జనవరి 6 (అక్షరం న్యూస్)

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత రాజకీయ పార్టీ ఏర్పాటుకు సన్నద్ధమవుతున్నారు. పార్టీ ఏర్పాటు, భవిష్యత్ కార్యాచరణను రూపొందించుకునేందుకు కమిటీల ఏర్పాటు, ప్రజాసమస్యలను గుర్తించి, వాటిని పరిష్కరించే దిశగా కార్యాచరణను సిద్ధం చేసుకోవాలని భావిస్తున్నారు. ఇందులో భాగంగా ఆమె మంగళవారం బంజారాహిల్స్‌లో తెలంగాణ జాగృతి విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశం నిర్వహించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రాష్ట్రంలో తెలంగాణ అస్తిత్వం కోసం పనిచేసే పార్టీ అవసరం ఉందని, సామాజిక తెలంగాణ సాధన కోసం కలిసి నడుద్దామని కవిత

➢ మిగతా 2వ పేజిలో..

# 10 నుంచి 16 వరకు సంక్రాంతి సెలవులు

**తెలంగాణ ప్రభుత్వం ప్రకటన**

హైదరాబాద్,జనవరి6 (అక్షరం న్యూస్)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్రాంతి సెలవులను ప్రకటించింది. జనవరి 10వ తేదీ నుంచి 16వ తేదీ వరకు అన్ని పాఠశాలలకు సంక్రాంతి సెలవులు ఇస్తున్నట్లు ప్రభుత్వం అధికారికంగా వెల్లడించింది. ఈ సెలవులు ప్రభుత్వ, ప్రైవేటు, వాణిజ్య పాఠశాలలకు వర్తిస్తాయని పేర్కొంది. జనవరి 16వ తేదీన కనుమ రోజును పురస్కరించుకుని ఐచ్ఛిక సెలవు కూడా తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. కనుమ రోజున రైతులు తమ పండుగను ప్రత్యేకంగా చేసుకుంటారు. కనుమ రోజున ఉత్సవాలు, పండుగ సంబరాలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. జనవరి 17వ తేదీ నుంచి అన్ని పాఠశాలలు తిరిగి ప్రారంభమవుతాయని స్పష్టం చేసింది. ప్రభుత్వం సెలవులు ప్రకటించడంతో విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. హాస్టళ్లలో ఉండే విద్యార్థులను తమ ఇళ్లకు తీసుకురావడానికి తల్లిదండ్రులు ప్లాన్ చేసుకుంటున్నారు.

# కాలుష్య రహిత నగరంగా హైదరాబాద్

- మన పిల్లలకు మంచి భవిష్యత్ కోసం తపన
- నగరంలోపల ఉన్న పరిశ్రమలను అవతలికి తరలింపు
- నగరంలో పీల్చే గాలి స్వచ్ఛంగా ఉండాలన్నదే లక్ష్యం
- పారిశ్రామక ప్రాంతాలను నివాస యోగ్యంగా మారుస్తాం
- హిల్ట్‌పాలసీపై ప్రకటన చేస్తూ..మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి



హైదరాబాద్,జనవరి6 (అక్షరం న్యూస్)

రేపటి తరాల భవిష్యత్ కోసం హిల్ట్‌పాలసీని తీసుకొస్తున్నామని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. హిల్ట్‌పాలసీపై చర్చ సందర్భంగా అసెంబ్లీలో ఆయన మాట్లాడారు. 'హిల్ట్‌పాలసీని సాదాసీదా భూమార్పిడిగా చూస్తున్నారు. దీనిపై సద్విమర్శలు చేస్తే స్వీకరిస్తాం. హిల్ట్ పాలసీ ద్వారా పారిశ్రామిక ప్రాంతం.. నివాస ప్రాంతంగా మారుతుంది. ఓఆర్ఆర్ లోపలి

➢ మిగతా 2వ పేజిలో..

# కాలుష్య నివారణకు ఇవి పాలసీ అమలు

- ఎలక్ట్రిక్ వాహనాలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు
- ఈవి వాహనాల ఛార్జింగ్ స్టేషన్ల పెంపునకు చర్యలు
- అసెంబ్లీలో మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి



➢ మిగతా 2వ పేజిలో..

# గ్యాస్‌చాంబర్‌లా ఢిల్లీ!

- వాయుకాలుష్యంతో కునారిల్లుతున్న దేశ రాజధాని
- ఆస్తమా, న్యూమోనియా రోగులకు నిత్యం నరకం
- శ్వాస సమస్యలతో ఆస్పత్రులకు పెద్ద ఎత్తున ప్రజలు
- పొగమంచుతో విమానాల రాకపోకలు ఆలస్యం
- చైనా సర్కారు చర్యలతో పదేళ్లలో పరిస్థితి మెరుగు
- అవే విధానాలను ఢిల్లీలోనూ పాటించాలి: నిపుణులు



రెండడుగుల దూరంలో ఏముందో కనిపించనంత దట్టంగా కమ్మేసిన పొగమంచు.. గాలిలో ప్రమాణాలకు మించి ప్రమాదకరమైన విషవాయువులు.. పులిమీద పుట్రలా, ఇంటా బయటా,

➢ మిగతా 2వ పేజిలో..

# సంక్రాంతికి ఆర్టీసీ స్పెషల్ సర్వీసులు

**అదనంగా 8,432 ప్రత్యేక బస్సులను నడపుతున్నట్లు వెల్లడి**

అమరావతి,జనవరి6 (అక్షరం న్యూస్)సంక్రాంతి పండుగకు సొంతూళ్లకు వెళ్లే వారికోసం ఏపీఎస్‌ఆర్టీసీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. రద్దీ దృష్ట్యా రోజూ నడిచే రెగ్యులర్ సర్వీసులకు అదనంగా 8,432 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినట్లు ప్రకటించింది. ఈసారి స్త్రీశక్తి పథకం దృష్ట్యా రాష్ట్రంలో పలు ప్రాంతాల మధ్య ప్రత్యేక బస్సుల ఏర్పాటులో ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆర్టీసీ తెలిపింది. 71 శాతం బస్సులను రాష్ట్రంలోని పలు ప్రాంతాల మధ్య ప్రత్యేక సర్వీసులుగా నడపాలని నిర్ణయించింది. గ్రామాలు, మండలాలు, పట్టణాల మధ్య రద్దీ గణనీయంగా పెరిగిన దృష్ట్యా.. వీటి మధ్య 6 వేల ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసింది. ఇతర రాష్టాల్లోని హైదరాబాద్, బెంగళూరు, చెన్నై ప్రాంతాలకు 2,432 ప్రత్యేక బస్సు సర్వీసులు నడిపేందుకు కేటాయించింది. పండుగ ముందు రోజుల్లో మొత్తం 3,857 ప్రత్యేక బస్సులు నడుపుతున్నారు. వీటిలో హైదరాబాద్‌కు 240, బెంగళూరుకు 102, చెన్నైకు 15 బస్సులు ఏర్పాటు చేయగా... రాష్ట్రంలోని పలు ప్రాంతాలకు 3500 ప్రత్యేక బస్సులు ఏర్పాటు

➢ మిగతా 2వ పేజిలో..

## నారాయణపేట జిల్లాలో విషాద ఘటన

**చిన్నారులను హత్య చేసి తానూ ఆత్మహత్య యత్నం**

నారాయణపేట,జనవరి6 (అక్షరం న్యూస్)

నారాయణపేట జిల్లా మరికల్ మండలం తీలేరు గ్రామంలో హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. ఓ తండ్రి ఇద్దరు చిన్న పిల్లలను హత్య చేసి తానూ ఆత్మహత్యాయత్నాని కి పాల్పడిన విషాద సంఘటన తీవ్రంగా కలచివేసింది. తీలేరు గ్రామానికి చెందిన శివరాం తన ఇద్దరు పిల్లలు రిత్విక (8), చైతన్య (5)లను కోయిల్ సాగర్ కెనాల్‌లోకి తోసివేసి హత్య చేశాడు. కెనాల్‌లో పడిన ఇద్దరు చిన్నారులు అక్కడికక్కడే మృతి చెందారు. అనంతరం శివరాం కూడా ఆత్మహత్యకు ప్రయత్నించాడు. స్థానికులు గుర్తించి మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అతని పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. పోలీసుల ప్రాథమిక విచారణలో శివరాం కొన్నేళ్లుగా భార్యతో దూరంగా ఉంటూ మానసిక ఒత్తిడికి గురవుతున్నట్లు తెలుస్తోంది. కుటుంబ సమస్యలే ఈ ఘోరానికి కారణమై ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. ఘటన సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను వెలికితీసి పోస్టుమార్టం నిమిత్తం

➢ మిగతా 2వ పేజిలో..

# సామాజిక తెలంగాణకై కలిసి నడుద్దాం

➢ మొదటి పేజి తరువాయి

పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగానే నిరంతరం తన పోరాటం ఉంటుందని, ప్రజాస్వామ్య పద్ధతిలో నడిచే తనకు అందరూ మద్దతివ్వాలని ఆమె కోరారు. తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలైన నీళ్లు, నిధులు, నియామకాలు 12 ఏళ్లలో ఏ మేరకు సాకారమయ్యాయి? ఇంకా ఏమేం చేయాలి? అనేది నిర్ధారించడానికి వేర్వేరు కమిటీలను ఏర్పాటు చేశారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ప్రజలకు ఎలాంటి సేవలందించాలి? తెలంగాణ ఆవిర్భవించాక ప్రజల జీవితాల్లో ఎలాంటి మార్పులు వచ్చాయి? అసలు ప్రజలు ఏం కోరుకుంటున్నారు? అనే విషయాలను తెలుసుకోవాలని భావిస్తున్నారు. జాగృతి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్.రూ?అబశ్రీశ్రీపసింగ్ అధ్యక్షతన ముగ్గురు సభ్యులతో స్టీరింగ్ కమిటీని ఏర్పాటు చేశారు. స్టీరింగ్ కమిటీలో సీనియర్ జర్నలిస్టులు సయ్యద్ ఇస్మాయిల్, లోక రవిచంద్ర, జాగృతి సీనియర్ నాయకురాలు మంచాల వరలక్ష్మి సభ్యులుగా ఉన్నారు. ఆయా కమిటీలు తెలంగాణ ఆవిర్భావం తర్వాత ఇప్పటివరకు జరిగిన పరిణామాలపై అధ్యయనం చేసి 17న స్టీరింగ్ కమిటీకి నివేదిక ఇవ్వాలని నిర్ణయించారు. జాగృతి స్టీరింగ్ కమిటీ ఆయా నివేదికలను అధ్యయనం చేసి కవితకు సమర్పించనుంది. ఆ తర్వాత జాగృతి విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం నిర్వహించి, కీలక నిర్ణయాలు తీసుకోవాలని తీర్మానించారు. అదేవిధంగా జాగృతి జనంబాటలో ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులు, రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ పరిణామాలపైనా చర్చించారు. ఈ సమావేశంలో జాగృతి 23 అనుబంధ విభాగాల రాష్ట్ర, జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు,ముఖ్య నేతలు పాల్గొన్నారు. ఉద్యమకారులు, జాగృతి కార్యకర్తలు, అభిమానులు, విద్యార్థులు, కార్మికులు, వివిధ ప్రజా, కులసంఘాల ప్రతినిధులు కవితను కలిసి, ఆమె ఏర్పాటు చేసే పార్టీకి మద్దతు ఇస్తామని ప్రకటించారు.

### కవిత రాజీనామాకు ఆమోదం

ఎమ్మెల్సీ పదవికి కవిత చేసిన రాజీనామాను మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి మంగళవారం ఆమోదించారు. ఆమె రాజీనామా ఆమోదంపై లెజిస్లేటివ్ సెక్రటరీ నోటిఫికేషన్ జారీ చే శారు. ఆస్థానం ఖాళీ అయినట్టు ప్రకటించారు. 2021లో నిజామాబాద్ స్థానిక సంస్థల స్థానం నుంచి శాసనమండలి సభ్యురాలిగా కవిత ఎన్నికయ్యారు. బీఆర్ఎస్ నుంచి సస్పెండ్ చేసిన రోజే ఆమె తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. చైర్మన్ అనుమతితో తన రాజీనామాకు దారితీసిన పరిస్థితులు, ఇతర అంశాలను ఆమె మండలిలో సోమవారం వివరించారు. ఇష్టపూర్వకంగానే రాజీనామా చేశానని, దాన్ని ఆమోదించాలని కవిత కోరారు. కవిత అభ్యర్థనను పరిగణనలోకి తీసుకుని ఆమె రాజీనామాను ఆమోదించాలని నిర్ణయం తీసుకున్నారు.

# కాలుష్య రహిత నగరంగా హైదరాబాద్

➢ మొదటి పేజి తరువాయి

ప్రాంతాల్లో కాలుష్యం లేకుండా చేసేందుకు సీఎం యత్నిస్తున్నారు. నగరంలోని పరిశ్రమలను ఓఆర్ఆర్ అవతలివైపునకు తరలిస్తాం అని

అన్నారు. ఈ పాలసీ మేము కొత్తగా చేస్తున్నది కాదు. దీనికోసం విస్తృతంగా చర్చలు జరిగాయి. వనరులు సమకూర్చుకునేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుంది. హిల్ట్ పాలసీ గురించి తెలియకుండా ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారు. పారిశ్రామికవేత్తల భూములను.. ప్రభుత్వ భూములని ప్రచారం చేస్తున్నారు. జీవో ఎంఎస్ 19కు సంబంధించి లీజు భూములపై ప్రభుత్వానికి సర్వాధికారులు ఉంటాయని గత ప్రభుత్వం జీవో తెచ్చింది. స్వచ్ఛందంగా ముందుకు వస్తే భూములు కన్వర్ట్ చేస్తాం. నగరవాసులను కాలుష్యం నుంచి రక్షించాలన్నదే మా లక్ష్యం అన్నారు. మా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి హేతుబద్ధత, శాస్త్రీయత ఉండాలని చూస్తున్నాం. భవిష్యత్ గురించి ఆలోచించే మా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని మంత్రి శ్రీధర్‌బాబు వివరించారు. మనం ఇన్ఫర్మేషన్ రెవల్యూషన్‌లో ఉన్నామని, అంతరిక్షంలో ఇళ్లు కట్టుకోబోతున్నామని గొప్పలు చెప్పుకుంటున్నాం కానీ, ఈ భూమిపై పుట్టిన జీవికి స్వచ్ఛమైన గాలి, నీరు అందించలేని అసమర్థ నాగరికతలో ఉన్నామనేది చేదు నిజం. అభివృద్ధి పేరిట జరుగుతున్న పర్యావరణ విధ్వంసాన్ని ఆపి, రాబోయే తరాలకు ఒక 'క్లీన్ ఎన్విరాన్ మెంట్'ను అందించడమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం 'హిల్ట్' పాలసీకి శ్రీకారం చుట్టిందని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. చాలా మంది హిల్ట్ పాలసీని కేవలం పారిశ్రామిక ప్రాంతాలను నివాస ప్రాంతాలుగా మార్చే ఒక సాదాసీదా 'ల్యాండ్ ట్రాన్స్‌ఫార్మేషన్' ప్రక్రియగా చూస్తున్నారు. కానీ ఇది కేవలం రెవెన్యూ రికార్డుల్లో మార్పు కాదు. 'పరిశ్రమలను ఓఆర్ఆర్ అవతలికి తరలించి, మన పిల్లలకు పీల్చేందుకు స్వచ్ఛమైన గాలిని, తాగేందుకు విషరహితమైన నీటిని అందించాలన్నదే మా సంకల్పం. ఇది రాబోయే తరాల కోసం మా ప్రభుత్వం వేస్తున్న ఆరోగ్యకరమైన పునాది అని మంత్రి వివరించారు. 1970వ దశకంలో హైదరాబాద్ పారిశ్రామిక ప్రస్థానం మొదలైంది. అప్పట్లో బాలానగర్, సనత్ నగర్, ఉప్పల్, జీడిమెట్ల వంటి ప్రాంతాలు నగరం వెలుపల ఉండేవి. కానీ నేడు..ఈ ప్రాంతాలు నగరం నడిబొడ్డున చేరాయి. ఫ్యాక్టరీ గోడ పక్కనే అపార్ట్‌మెంట్లు వెలిశాయి. పరిశ్రమల చిమ్నీల నుండి వచ్చే విషపూరిత పొగ నేరుగా బెడ్‌రూమ్‌ల్లోకి ప్రవేశిస్తోంది. నివాస గృహాలకు, పరిశ్రమలకు మధ్య ఉండాల్సిన 'బఫర్ జోన్' మాయమైపోయింది.మనం మన పిల్లల కోసం కోట్ల ఆస్తులు కూడబెట్టవచ్చు కానీ, వారు పీల్చే గాలి, తాగే నీరు విషతుల్యం అయితే ఆ ఆస్తుల వల్ల ఉపయోగం ఏంటని మంత్రి ప్రశ్నించారు. ఇది 'బిడ్డలకు బంగారు గిన్నెలో విషం ఇచ్చి తాగమన్నట్టు' ఉంటుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకృతి ఒక్కసారి నాశనమైతే తిరిగి రాదని, మనం ఈ భూమికి యజమానులం కాదని, కేవలం ధర్మకర్తలం మాత్రమేనని గుర్తుచేశారు.

చరిత్రలో గొప్ప మార్పులన్నీ ఒకే అడుగుతో మొదలవుతాయని, అభివృద్ధి పేరిట జరుగుతున్న విధ్వంసాన్ని ఆపడానికి ఆ మొదటి అడుగు తెలంగాణ నుండే ఎందుకు పడకూడదని మంత్రి శ్రీధర్ బాబు ఉద్ఘాటించారు. రాజకీయ విమర్శలు పట్టించుకోకుండా, నేల మనుగడ కోసం, పిల్లల ప్రాణాలను కాపాడటం కోసం ఈ చారిత్రక బాధ్యతను ప్రభుత్వం భుజానెత్తుకుందని ఆయన స్పష్టం చేశారు. పరిశ్రమలను జనావాసాలకు దూరంగా తరలించడం ద్వారా హైదరాబాద్‌ను కేవలం కాంక్రీట్ వనంగా కాకుండా, ఒక నివాసయోగ్యమైన మహా నగరంగా మార్చడమే 'హిల్ట్' పాలసీ అంతిమ లక్ష్యమని ఆయన వ్యాఖ్యానించారు.

# కాలుష్య నివారణకు ఇవి పాలసీ అమలు

హైదరాబాద్,జనవరి6 ఈవి వాహనాల బ్యాటరీల సామర్థ్యం పెంపునకు కంపెనీలు చర్యలు చేపట్టాయని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈవి పాలసీ కింద తయారీదారులు, డీలర్లతో భేటీ ఏర్పాటు చేశామని అన్నారు. ఈవి వాహనాల ఛార్జింగ్ స్టేషన్ల సంఖ్య పెంపునకు చర్యలు ఉంటాయన్నారు. మంగళవారం శాసనసభలో పొన్నం మాట్లాడుతూ.. ఈవీ వాహనాల రాయితీ అమలుతో రూ.900 కోట్ల పన్ను నష్టం అని.. ఉద్యోగులు ఈవి వాహనాలు కొనుగోలు చేస్తే 20 శాతం తగ్గింపు ఉంటుందని పొన్నం తెలియజేశారు. ఉద్యోగులకు 20 శాతం వరకు తగ్గించాలని కంపెనీలను కోరామని అన్నారు. ఎంఎన్ సి కంపెనీలు ఈవి వాహనాలు కొనుగోలు చేసేలా విధానం ఉంటుందని, పిఎం ఈ డ్రైవ్ కింద 575 ఆర్టిసి బస్సులు నడుస్తున్నాయని చెప్పారు. కొత్తగా 200కు పైగా ఈవి బస్సులు వస్తున్నాయని, వరంగల్ లో 100, నిజామాబాద్ లో 50 బస్సులు వస్తున్నాయని పేర్కొన్నారు. 15 ఏళ్లు దాటిన వాహనాలను స్క్రాప్ చేయాలని, స్క్రాప్ పాలసీ కింద ప్రోత్సాహం ఇచ్చేలా జివో తీసుకువచ్చామని పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. మంగళవారం శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు అడిగిన

ప్రశ్నలకు సమాధానంగా మంత్రి ఈ కీలక ప్రకటన చేశారు. తాము అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో ఈవీ పాలసీని తీసుకువచ్చామని, ఈ ఏడాది కాలంలో లక్ష ఈవీ వాహనాలు అమ్ముడయ్యాయని వెల్లడించారు.

కాలుష్యం తగ్గాలంటే ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరగాలని భాజపా ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి అన్నారు. ఎలక్ట్రిక్ వాహనాలపై కేంద్రం సబ్సిడీ ఇస్తోందని.. రాష్ట్ర ప్రభుత్వం కూడా అలా ఇస్తోందా? అని ప్రశ్నించారు. ఛార్జింగ్ స్టేషన్లు లేకపోవడంతో గ్రామీణ ప్రాంతాల్లో ఈవీలను తక్కువగా వినియోగిస్తున్నారు. రాష్ట్రం మొత్తంపై ఆ తరహా వాహనాలు 70 వేలే నడుస్తున్నాయి. కాలుష్యం తగ్గాలంటే ఈ సంఖ్య పెరగాలి. రోడ్ ట్యాక్స్, వెహికిల్ ట్యాక్స్ మినహాయిస్తూ ప్రభుత్వం ప్రోత్సహించాలి. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అధికారులు ఎలక్ట్రిక్ వాహనాలు వాడాలి. ప్రభుత్వం ఆ దిశగా కృషి చేయాలని వెంకట రమణారెడ్డి అన్నారు. ఎలక్ట్రిక్ వాహనాల మీద కేంద్రం సబ్సిడీ ఇస్తుంది.. తెలంగాణ ప్రభుత్వం ఎలక్ట్రిక్ వాహనాల మీద సబ్సిడీ ఇస్తుందా? కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి ప్రశ్నించారు. గ్రామీణ ప్రాంతాల్లో 40శాతం మాత్రమే ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం ఉందని తెలిపారు.ఛార్జింగ్ స్టేషన్లు లేకపోవడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో ఎలక్ట్రిక్ వాహనాలను వాడటం లేదని.. తెలంగాణలో 70 వేల ఎలక్ట్రిక్ వాహనాలే నడుస్తున్నాయని వెల్లడించారు. పొల్యూషన్ తగ్గాలంటే ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరగాలి.. రోడ్ ట్యాక్స్, వెహికిల్ ట్యాక్స్ మినహాయిస్తూ.. ప్రోత్సహించాలని కోరారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అధికారులు ఎలక్ట్రిక్ వాహనాలు వాడాలని తెలిపారు. ప్రభుత్వం ఆ దిశగా కృషి చేయాలని చెప్పారు. త్రీ వీలర్, ఫోర్ వీలర్ ఎలక్ట్రిక్ వాహనాలపై ప్రమోట్ చేయాలని సిర్పూర్ బీజేపీ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు తెలిపారు. 'హైదరాబాద్‌ను పొల్యూషన్ ఫ్రీ చేయాలంటే.. ఎలక్ట్రిక్ వాహనాలను వాడాలి.. ఎలక్ట్రిక్, సోలార్ ప్యానెల్ తో నడిచే వాహనాలను ప్రోత్సహించాలి.. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరగాలంటే పెద్ద ఎత్తున సబ్సిడీలు కల్పించాలి.. పార్కింగ్ స్థలాల్లో ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలి.. ఇవీ పాలసీని తీసుకుని వస్తున్నందుకు ధన్యవాదాలు' అని ఎమ్మెల్యే వెల్లడించారు.

హైదరాబాద్‌ను కాలుష్య రహితంగా మార్చాలంటే ఈవీలను వాడాలని చెప్పారు. వినియోగం పెరిగేందుకు పెద్ద ఎత్తున సబ్సిడీలు కల్పించాలని.. పార్కింగ్ స్థలాల్లో ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలన్నారు. ఈవీ పాలసీ తీసుకొస్తున్నందుకు ప్రభుత్వానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## నారాయణపేట జిల్లాలో విషాద ఘటన

తరలించారు. ఈ దారుణ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు అన్ని కోణాల్లో విచారణ చేపట్టారు. ఇద్దరు చిన్నారుల మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. భార్య కాపురానికి రావడం లేదనే కోపంతో పిల్లలు రితిక (9), కుమారుడు చైతన్య (6)ను తండ్రి శివరాములు ఉరితీసి హత్య చేశాడు. అనంతరం యాపల్ చెరువులో వారి మృతదేహాలను పడేసి.. విద్యుత్ తీగలు పట్టుకుని చనిపోయేందుకు యత్నించి విఫలమయ్యాడు. ఆ తర్వాత పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. శివరాములును స్థానికులు మహబూబ్‌నగర్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## ర్యాంకులే చదువుకలు కొలమానం కాదు

### పిల్లలపై ఒత్తిడి చేస్తే దుష్ప్రభావం

### విద్యార్థి ఆత్మహత్యనేపథ్యంలో పోలీసుల సూచన

హైదరాబాద్,జనవరి6 ఇటీవల బడికి వెళ్లేందుకు సిద్ధం కావాలని తల్లిదండ్రులు చెప్పడంతో అందుకు ఇష్టంలేని బాలుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ లిమిట్స్ లో జరిగింది. అయితే తల్లిదండ్రులు పిల్లపై ఒత్తిడి పెంచరాదని సైబరాబాద్ పోలీసులు సూచించారు. ఇది తీవ్ర ప్రభావంచూపుతుందన్నారు. చదువుల ఒత్తిడితో ఇక జీవితంలో ఏమీ లేదననే రీతిలో విద్యార్థులు తమకు తాముగా మరణ శాసనం రాసుకుంటున్నారు. జీవితంలో పరీక్షలు అనేవి ఒక భాగం మాత్రమే అని.. పరీక్షలే జీవితం కాదు. కేవలం చదువే జీవితం కాదు. చదువు లేకున్నా విషయజ్ఞానాన్ని, హార్డ్ వర్క్, ప్యాషన్ ను నమ్మి ఎంతో మంది జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించారు. నిరుపేద కుటుంబంలో పుట్టి.. చెప్పులు కుడుతూ వీధి దీపాల కింద చదివి అబ్రహాం లింకన్ అమెరికన్ ప్రెసిడెంట్ అయ్యారు. జీవితంలో పెద్దగా చదువు లేనప్పటికీ పట్టుదల, కృషి ఉంటే గొప్పవారు కావచ్చని శ్రీనివాస రామానుజన్, రజనీకాంత్, నవాజుద్దీన్ సిద్దికీ, మార్క్ ట్వెయిన్, స్టీవ్ జాబ్స్, షేక్ స్పియర్, మైఖేల్ ఫారడే, గ్రెగర్ మెండల్, విన్ స్టన్ చర్చిల్, అబ్రహాం లింకన్, ఆల్బర్ట్ ఐన్ స్టీన్ తదితరులు నిరూపించారు.

# హిల్ట్ పాలసీతో 10,776 కోట్ల ఆదాయం

➢ మొదటి పేజి తరువాయి

ఎకానమీ (క్యూర్) ద్వారా ఓఆర్ఆర్ లోపలివైపు అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఇక్కడే భారత్ ఫ్యూచర్‌సిటీ ఉందని, ఇందులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) నగరంతో పాటు ఒక హెల్త్ సిటీ కూడా ఉంటుందని తెలిపారు. పెరి అర్బన్ రీజియన్ ఎకానమీ (ప్యూర్)లో ఓఆర్ఆర్–ఆర్ఆర్ఆర్ మధ్యన కర్మాగారాలు, లాజిస్టిక్స్ హబ్‌లు ఏర్పాటవుతాయని, బ్లూ–కాలర్ ఉద్యోగాలు వస్తాయని తెలిపారు. ఇక రూరల్ అగ్రి రీజియన్ ఎకానమీ (రేర్)లో ఆర్ఆర్ఆర్ అవతలివైపు వ్యవసాయాన్ని, అనుబంధ రంగాలనుప్రోత్సహించి అధిక విలువైన బయో ఎకానమీగా పరిగణిస్తామని వివరించారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో జర్మన్ డ్యూయల్–సిస్టమ్ ఆఫ్ అప్రెంటి?అబశ్రీశ్రీసషి?అబశ్రీశ్రీపను ఏర్పాటు చేయనున్నట్టు చెప్పారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మార్చడమే విజన్ డాక్యుమెంట్ లక్ష్యమని తెలిపారు. స్వయం సహాయక సంఘాల బృందాలకు రుణాలు ఇవ్వడమే కాకుండా వాటిని కార్పొరేట్ సంస్థలుగా మార్చనున్నట్టు భట్టి తెలిపారు.

### ప్రభుత్వ ఉద్యోగులందరికీ రూ.కోటి బీమా బ్యాంకులతో సంప్రదింపులు జరుపుతున్నాం:భట్టి

రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులందరికీ త్వరలో రూ.కోటి బీమా పథకాన్ని అమలు చేసేందుకు కసరత్తు చేస్తున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఇందుకోసం బ్యాంకులతో చర్చలు జరుపుతున్నామని వెల్లడించారు. పలువురు ఎమ్మెల్యేలు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానం ఇచ్చారు. సింగరేణిలో కార్మికులందరికీ రూ.కోటి బీమా పథకాన్ని అమలు చేస్తున్నామని ఆయన గుర్తు చేశారు. ఇదే విధానంలో రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులందరికీ రూ.కోటి బీమా అమలు చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. కాగా, సింగరేణికి చెందిన ఖాళీ భూముల్లో కార్మికులు/మాజీ కార్మికులు ఇళ్లు కట్టుకోవడానికి అవకాశం ఇవ్వాలని, మెడికల్ ఇన్‌వాలిడేషన్ సౌకర్యం కొనసాగించాలని సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కోరారు. దీనిపై భట్టి జవాబు ఇస్తూ... ఇళ్ల నిర్మాణం విషయమై సింగరేణి పాలక మండలి సమావేశంలో చర్చించి, నిర్ణయం తీసుకుంటామన్నారు.

# నేను నంబర్ 2

- నాకు మంత్రి పదవి అవసరం లేదు
- టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్ వ్యాఖ్యలు

హైదరాబాద్, 'రాష్ట్రంలో నేను నంబర్ 2' అని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ వ్యాఖ్యానించారు. తనకు మంత్రి పదవి అవసరం లేదని, ఇప్పటి వరకూ మంత్రి పదవి ఇవ్వాలంటూ ఎవరినీ అడగలేదని చెప్పారు. విప్ రామచంద్రనాయక్‌తో కలిసి అసెంబ్లీ లాబీ వైపు ఆయన వస్తుండగా... కాబోయే ఇద్దరు మంత్రులు కలిసి వస్తున్నారంటూ విలేకరులు వారి వద్ద ప్రస్తావించారు. దీనికి మహేశ్‌గౌడ్ స్పందిస్తూ తాను నెంబర్ టూ స్థానంలో ఉన్నానని అన్నారు. మంత్రి పదవి వస్తే... కేవలం ఒకే శాఖను చూడాల్సి ఉంటుందని, తాను ఇప్పుడు అన్ని శాఖల గురించి తెలుసుకోవచ్చని పేర్కొన్నారు. కాగా, ఆస్పత్రిలో చేరిన కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీని తాను ఫోన్‌లో పరామర్శించానని, ప్రస్తుతం ఆమె ఆరోగ్యం బాగుందని వివరించారు.

హోంమంత్రిని అవుతా:ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి
అమిత్‌షాను తీసేసినియమిస్తారేమో: దానం

మహేశ్‌గౌడ్ మీడియాతో మాట్లాడుతుండగా.. ఎమ్మెల్యే దానం నాగేందర్, బీజేపీ ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి అక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా రాకేశ్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీ వ్యక్తి ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నానని మహేశ్‌ను ఉద్దేశించి అన్నారు. దీనికి మహేశ్ బదులిస్తూ.. మీకు ఆ స్వేచ్ఛ ఉందని వ్యాఖ్యానించారు. ఎప్పటికైనా తాను హోం మంత్రిని అవుతానని, రాసి పెట్టుకోవాలని రాకేశ్‌రెడ్డి అన్నారు. అక్కడే ఉన్న దానం నాగేందర్ స్పందిస్తూ అమిత్‌షాను తొలగించి.. రాకేశ్‌రెడ్డిని కేంద్ర హోంమంత్రిగా నియమిస్తారేమోనని వ్యంగ్యంగా అన్నారు. శాసనసభ నుంచి బీఆర్ఎస్ వాకౌట్ చేసినా ఆ 10 మంది ఎమ్మెల్యేలు సభలోనే ఉన్నారని విలేకరులు ప్రస్తావించగా... అవును అంటూ దానం బదులిచ్చారు. అనర్హత ముప్పు, మళ్లీ పోటీ గురించి విలేకరులు ప్రశ్నించగా... తాను దేనికైనా సిద్ధమని దానం స్పష్టం చేశారు.

# గ్యాస్‌చాంబర్‌లా ఢిల్లీ!

➢ మొదటి పేజి తరువాయి

అణువణువునా వ్యాపించి ఉన్న మొండి బ్యాక్టీరియా.. ఇదీ దేశ రాజధాని ఢిల్లీ ప్రస్తుత పరిస్థితి! అప్పుడెప్పుడో రెండో ప్రపంచ యుద్ధ సమయంలో యూదులను చంపేందుకు నాజీ నియంత హిట్లర్ గ్యాస్ చాంబర్లను వాడేవాడని చరిత్ర చెబుతోంది. ఇప్పుడు ఢిల్లీ నగరమే ఈ వాయుకాలుష్యంతో, యాంటీబయాటిక్ మందులకు లొంగని సూపర్‌బగ్స్‌తో.. ప్రమాదకరమైన గ్యాస్‌చాంబర్‌లా మారి ప్రజలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. మరీముఖ్యంగా.. ఆస్తమా, న్యూమోనియా వంటి సమస్యలతో బాధపడుతున్నవారికి ఈ వాతావరణం అక్షరాలా నరకం చూపిస్తోంది. గొంతు మంట, ఊపిరి తీసుకోలేక పోవడం వంటి సమస్యలతో ఆస్పత్రులకు వస్తున్నవారి సంఖ్య క్రమంగా పెరుగుతోంది. దట్టమైన పొగమంచు కారణంగా ఢిల్లీలో విమానాల రాకపోకలు ఆలస్యమవుతున్నాయి. ఏటా చలికాలం రాగానే ఢిల్లీని తీవ్రంగా ఇబ్బంది పెట్టే సమస్య ఇది. ఈ సీజన్‌లో సగటు ఢిల్లీవాసి పీల్చే ఊపిరిలో ఎంత కాలుష్యం ఉంటుందంటే.. రోజుకు 33–50సిగరెట్లు తాగినదాంతో సమానమని అంచనా. అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారం వాయునాణ్యత సూచీ (ఏక్యూఐ).. 0 నుంచి 50 మధ్య ఉంటే మంచిది. 51–100 వరకూ..పర్వాలేదు. 101–150 మధ్యలో ఉంటే..వృద్ధులు, పిల్లలకు ఇబ్బంది. 151–200 వరకూ ఉంటే ఆ గాలి అనారోగ్యకరమైనది. 201–300 వరకూ అత్యంత అనారోగ్యకరం. 301 దాటితే అత్యవసర పరిస్థితి కింద లెక్క. ఢిల్లీలోని మెజారిటీ ప్రాంతాల్లో దాదాపు అన్ని రోజులు ఏక్యూఐ 300కు పైనే నమోదవుతోంది. డిసెంబరులో ఒక దశలో ఏకంగా 432, 461కి చేరింది.

### ఆ రెండే ఆదర్శం..

రెండున్నర దశాబ్దాల క్రితం బీజింగ్‌లో ఇదే సమస్యతో బాధపడ్డ చైనాను అనుసరించాలని ఢిల్లీ ఎనర్జీ అండ్ రీసోర్సెస్ ఇన్‌స్టిట్యూట్'లోని 'సెంటర్ ఫర్ ఎయిర్ క్వాలిటీ రిసెర్చ్'కు చెందిన సురేశ్ రామసుబ్రమణ్య అయ్యర్ వంటి నిపుణులు సలహా ఇస్తున్నారు. అప్పట్లో బీజింగ్.. ఈ భూమ్మీదే అత్యంత దట్టమైన పొగమంచు, కాలుష్యంతో నిండిపోయిన నగరంగా ఉండేది. కాలుష్యాన్ని తగ్గించడానికి అధికారులు వాహన ఉద్గారాలపై, నిర్మాణపనులపై కఠిన ఆంక్షలు విధించారు. పాత, కాలంచెల్లిన వాహనాలు రోడ్లపైకి రాకుండా నిషేధించారు. ప్రజారవాణాను పెద్ద ఎత్తున అందుబాటులోకి తెచ్చారు. పచ్చదనం పెంచారు. ఆ చర్యలు ఫలించడంతో 2010 నాటికి బీజింగ్‌లో గాలి నాణ్యత అద్భుతంగా మెరుగుపడింది. అలాగే.. సూరత్‌లోని పారిశ్రామికవాడల్లో కాలుష్యాన్ని తగ్గించేందుకు ప్రపంచంలోనే తొలిసారిగా వాడిన 'పార్టిక్యులేట్ మ్యాటర్ ఎమిషన్స్ ట్రేడింగ్' విధానాన్ని.. ఢిల్లీ చుట్టుపక్కల ఉన్న పరిశ్రమలకూ వర్తింపజేయవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. ఆ విధానంలో భాగంగా..గుజరాత్ ప్రభుత్వం సూరత్‌లోని ప్రతి పరిశ్రమకూ కాలుష్య ఉద్గారాలపై ఒక పరిమితి విధించింది. ఏదైనా ఒక పరిశ్రమ ఆ పరిమితిలోపే కాలుష్యకారకాలను విడుదల చేస్తే ఆ పరిశ్రమకు ప్రభుత్వం కొన్ని క్రెడిట్ పాయింట్లు ఇస్తుంది. దీంతో, సూరత్‌లో కాలుష్యం 20–30శా దాకా తగ్గినట్టు తాజా అధ్యయనంలో వెల్లడైంది.

# సంక్రాంతికి ఆర్టీసీ స్పెషల్ సర్వీసులు

చేశారు. పండుగ తిరుగు ప్రయాణానికి మొత్తం 4,575 బస్సులు ఏర్పాటు చేశారు. హైదరాబాద్‌కు 1800, బెంగళూరు 200, చెన్నై 75 ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయగా.. వీటిలో రాష్ట్రంలోని పలు ప్రాంతాల మధ్య నడిపేందుకు 2500 బస్సులు ఏర్పాటు చేశారు. ప్రత్యేక బస్సుల్లోనూ సాధారణ ఛార్జీలే వసూలు చేయనున్నట్లు ఆర్టీసీ ప్రకటించింది. దూర ప్రాంతాలకు నడిచే ప్రత్యేక బస్సుల్లో ముందస్తు రిజర్వేషన్ సదుపాయం కల్పించినట్లు తెలిపింది.

## రైతులందరూ తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

- స్టేషన్ ఘనాపూర్ ఏడిఏ వసంత సుగుణ



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్),

జనవరి 06: రైతులందరూ తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిన అవశ్యకత గురించి స్టేషన్ ఘనపూర్ ఏడిఎ వసంత సుగుణ వివరించారు. మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు మంగళవారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడిఎ వసంత సుగుణ మాట్లాడుతూ రైతు రిజిస్ట్రేషన్, ప్రకృతి వ్యవసాయం, యూరియా బుకింగ్ యాప్ వినియోగంపై రైతులకు క్షత్రస్థాయిలో అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. రైతులందరూ తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోని, కేంద్ర ప్రభుత్వం అందించే వివిధ పథకాలు, రాయితీలు పొందాలని సూచించారు. రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి, ప్రకృతి సిద్ధమైన పద్దతుల్లో వ్యవసాయం చేసేంద కు రైతులు మొగ్గు చూపాలని, ఎరువుల కొరత లేకుండా, పారదర్శకంగా యూరియా పొందేందుకు కొత్తగా ప్రవేశపెట్టిన బుకింగ్ యాప్ విధానంపై రైతులు అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కరుణాకర్, వ్యవసాయ విస్తర్ణాధికారులు కల్పన. కీర్తిస్నేహ, అజయ్, శివుడు, కృషి సఖిలు కందుల శిరీష, లక్ష్మ తదితరులు

## రామగుండం లో అత్యధిక స్థానాలు పద్మశాలీలకే దక్కాలి పద్మశాలి సేవా సంఘం ఏకగ్రీవ తీర్మానం



?జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం కార్పోరేషన్ పరిధిలో అత్యధిక జనాభా కలిగిన పద్మశాలీ సామాజిక వర్గానికి రిజర్వేషన్ అనుకులిస్తే సుమారు 28 స్థానాలలో పోటి చేయుటకు అభ్యర్థులు ఆసక్తిగా ఉన్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో జరిగిన సమావేశంలో రాజకీయ పార్టీలకు అతీతంగా పద్మశాలీలను గెలిపించుకోవాలని ఏకగ్రీవ తీర్మానం చేశారు. అత్యధిక ఓటు బ్యాంకు కలిగిన మన బలాన్ని చాటిచెప్పి, మన వారు అత్యదిక మెజారిటీ కార్పోరేట్ స్థానాలు గెలుచుకుని పద్మశాలి జెండా ఎగరవేయలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రామగుండం కార్పొరేషన్ ఏరియా పద్మశాలి సేవా సంఘం ముఖ్య ప్రతినిధులు మరియు వివిధ ప్రాంతాల అధ్యక్షులు పాల్గొన్నారు:గెలుపే లక్ష్యంగా ఐక్యంగా పోరాడాలని,జిల్లా ,రాష్ట్ర నాయకత్వాన్ని ప్రచారంలో పాల్గోనేల చేయాలని ఈ సందర్భంగా తీర్మానించారు.చిప్ప రాజేశం (అధ్యక్షులు)ఆడెపు శంకర్ (ప్రధాన కార్యదర్శి)పిట్ట లక్ష్మ నర్సయ్య (వర్కింగ్ ప్రెసిడెంట్)మండల సత్యనారాయణ (గౌరవ అధ్యక్షులు)గుండేటి రాజేష్ జిల్లా ఉపాధ్యక్షులు,కోండి సంపత్ (కోశాధికారి)మోర శ్రీనివాస్ (ఉపాధ్యక్షులు)మామిడాల రాజేశ్వర్ రావు (ఉపాధ్యక్షులు)ఎలగందుల శ్రీకాంత్ (అంతర్గాం మండల అధ్యక్షులు)అనుమ భద్రయ్య (ఎన్ టి పి సి అధ్యక్షులు)దేవునపల్లి చక్రపాణి (8వ కాలనీ అధ్యక్షులు)తాటికొండ రాజబాబు (లక్ష్మ పురం అధ్యక్షులు)ఆడెపు రాజేశం (ఎలుక పల్లి అధ్యక్షులు)బొద్దున శంకరయ్య (రామగుండం మండల ప్రధాన కార్యదర్శి)ఈ భేటీలో అన్ని మండలాల ముఖ్య నేతలు, మాజీ కార్పొరేటర్లు మరియు ప్రస్తుతం పోటీలో ఉన్న అభ్యర్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ మద్దతును ప్రకటించారు.

## భారతీయ జనతా పార్టీ జనగామ మండల సన్నాహక సమావేశం




జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

భారతీయ జనతా పార్టీ జనగామ మండలం అధ్యక్షులు గుండబోయిన భూమయ్య ఆధ్వర్యంలో మున్సిపల్ ఎన్నికల సన్నాక సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వి రావుల రాజేందర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... రాబోయే కార్పొరేటర్ ఎన్నికలలో రామగుండం నియోజకవర్గ లో భారతీయ జనతా పార్టీ బిజెపి జెండా ఎగరవేయాలని బిజెపి అభ్యర్థులను అత్యధిక సంఖ్యలో గెలిపించుకునే దిశగా కార్యకర్తలు అందరు కూడా పనిచేసే రామగుండం కార్పొరేషన్ కైవసం దిశగా పనిచేయాలని చెప్పి దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ పెద్దపెల్లి జిల్లా దళిత మోర్చా అధ్యక్షులు మచ్చ విశ్వాస్, బిజెపి పెద్దపల్లి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి మామిడి రాజేష్జనరల్ సెక్రటరీ ఇరుగురాల శివ కుమార్, బండారి శ్యామ్, జనగామ శివరాం, మామిడి సంపత్, తడగొండ నర్సయ్య, అంకార్ భారత్, పిట్టలా కొమురయ్య, కుమ్మరి మల్లేష్, విశనాథ్, పృథ్వి, పంగ రవి, హర్ష, అధిక సంఖ్యలో బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 325 మంది విద్యార్థినీ విద్యార్థులకు బూట్లు పంపిణీ



జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

పిన్నింటి రవీందర్ రెడ్డి సరళ దంపతుల మనవడు సమర్ రెడ్డి జన్మదిన పురస్కరించుకొని మంగళవారం గాంధీ పార్క్ మండల పరిషత్ పాఠశాలలో 325 మంది విద్యార్థులకు షూస్ ను పంపిణీ చేశారు. స్థానిక గాంధీనగర్ గాంధీ పార్క పాఠశాల గాంధీపార్క్ లొ 325మంది విద్యార్థిని విద్యార్థులకు రూ 140000/- విలువచేసే షూస్ ను పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ సతీమణి మనాలి రాజ్ ఠాకూర్ చేతుల మీదు గా విద్యార్థిని విద్యార్థులకు షూస్ ను వారి చేతుల మీదుగా అందజేయడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ...ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే



చేతులు మిన్న అని పిన్నింటి రవీందర్ రెడ్డి ని మరియు శ్రావణ్ రెడ్డి ని అభినందించారు . నాలుగవ తరగతి విద్యార్థిని శివన్య నృత్యాన్ని అభినందించి సన్మానించి నగదు బహుమతి నీ అందించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య కారకులైన ఉపాధ్యాయుడు నల్ల రవి ని అభినందించారు.ఈ కార్యక్రమంలో రామగుండం ఎంఈఓ జింక మల్లేశం, కాంప్లెక్స్ హెచ్ఎం ఎ.మల్లారెడ్డి, హెచ్ఎఫ్ రాంబాబు ,ఐలేని రాంరెడ్డి, పిన్నింటి శ్రీనివాస్ రెడ్డి, ఉమ్మెంతల దేవేందర్ రెడ్డి, బుచ్చిరెడ్డి, బాలసాని స్వామి గౌడ్, కొక్కిరాల శ్రీనివాస్ రావు, కంది రవీందర్ రెడ్డి, మరియు దాతలైన రవీందర్ రెడ్డి, కుటుంబ సభ్యులు, మరియు పాఠశాల యొక్క ఉపాధ్యాయిని ఉపాధ్యాయునిలు పాల్గొన్నారు.

## హరీష్ రావుపై ఎన్ని కుట్రలు చేసినా.. న్యాయమే గెలిచింది

- బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు కందుకూరి ప్రభాకర్



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) జనవరి 06:

మాజీ మంత్రి, ఎమ్మెల్యే, శాసనసభా పక్ష ఉప నాయకులు హరీష్ రావుపై కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా చివరికి న్యాయమే గెలిచిందని బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు కందుకూరి ప్రభాకర్ అన్నారు. ఫోన్ ట్యాపింగ్ పేరుతో ఆయనపై బురదజల్లి రాజకీయంగా ఇబ్బంది పెట్టాలని చూసిన రాష్ట్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు తీర్పు ఒక చెంపపెట్టు అని పేర్కొన్నారు. ఎటువంటి ఆధారాలు లేవని తెలిసినా కేవలం కక్షసాధింపు కోసమే సుప్రీంకోర్టు వరకు వెళ్లిన కాంగ్రెస్ ప్రభుత్వానికి అక్కడ చ్చుదురైందని అన్నారు. ఇకపై ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీష్ రావును విచారించేందుకు వీల్లేదని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేయడంతో, ఆయనపై వచ్చిన ఆరోపణలన్నీ అబద్ధాలేనని తేలిందని అన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న నాయకుల గొంతు నొక్కాలని చూస్తే ఫలితం ఇలాగే ఉంటుందని, అక్రమ కేసులు పెట్టి వేధించడం మానుకొని, ఇప్పటికైనా ప్రభుత్వం పరిపాలనపై దృష్టి పెట్టాలని,అబద్ధపు ప్రచారాలు, రాజకీయ కుతంత్రాలు ఎంతో కాలం సాగవని, చివరికి ధర్మమే నిలబడుతుందని పేర్కొన్నారు.

## రోడ్డు భద్రత మాస ఉత్సవాల సందర్భంగా విద్యార్థులకు రోడ్డు భద్రత అంశాల మీద క్విజ్ కాంపిటీషన్ ఏర్పాటు



మహబూబాబాద్ /కేసముద్రం /జనవరి 6/అక్షరం న్యూస్ :-

రాష్ట్ర రోడ్డు భద్రత మాస ఉత్సవాల్లో భాగంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేసముద్రం స్టేషన్ మరియు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నందు విద్యార్థిని విద్యార్థులకు రోడ్డు భద్రత మీద కొన్ని రకాలైనటువంటి సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా రోడ్డు రవాణా అధికారి జయపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రయాణం చేసేటప్పుడు హెల్మెట్ తప్పనిసరి అని పేర్కొన్నారు అదేవిధంగా రోడ్డు మీద ప్రయాణం చేసేటప్పుడు మత్తు పదార్థాలు సేవించి డ్రైవింగ్ చేయకూడదని పేర్కొన్నారు అదేవిధంగా సేఫ్టీ డ్రైవింగ్ చేసేటటువంటి విధానాన్ని వివరించడం జరిగింది.ఈ రోడ్డు భద్రత మాస ఉత్సవాల సందర్భంగా విద్యార్థులకు రోడ్డు భద్రత అంశాల మీద క్విజ్ కాంపిటీషన్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా విజేతలకు బహుమతులు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి రాజు అదేవిధంగా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ మల్లికార్జున్ అదేవిధంగా ఆర్టిఏ డైరెక్టర్ రావుల మురళి, మరియు తదితరులు పాల్గొనడం జరిగింది.



## గోదావరిఖని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులకు క్రీడా పోటీలు



జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

జనవరి 26 గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రీడా సాంస్కృతిక పోటీలను మంగళవారం కోర్టు ఆవరణలో శ్రీనివాసరావు అదనపు జిల్లా న్యాయమూర్తి హాజరైన ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి నల్లాల వెంకట్ సచిన్ రెడ్డి రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ దుర్వ వెంకటేష్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ న్యాయవాదులు నిరంతరం పని ఒత్తిడిలో ఉంటారని క్రీడలు మానసిక ఉల్లాసానికి ఒత్తిడిని దూరం చేయడానికి దోహదం చేస్తాయని ఈ క్రీడా కార్యక్రమాలు స్వర్గీయ గోషిక ప్రకాష్ న్యాయవాది స్మారకార్థం నిర్వహిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు తౌటం సతీష్ జనరల్ సెక్రటరీ సంజయ్ కుమార్ ఉపాధ్యక్షులు దేశెట్టి అంజయ్య క్రీడా మరియు సాంస్కృతిక కార్యదర్శి ఎరుకల ప్రదీప్ కుమార్ సంయుక్త కార్యదర్శి ముచ్చుకుర్తి కుమార్ కోశాధికారి ఉమర్ గ్రంథలయ కార్యదర్శి పేర్క మనోహర్ కార్యవర్గ సభ్యులు పంగ శంకర్ శోభారాణి శ్రీధర్ గాదె శ్రీలత సభ తబస్సుమ్ సీనియర్ న్యాయవాది చందాల శైలజ గవర్నమెంట్ ప్లీడరు శాంతన్ కుమార్ గొర్రె రమేష్ గుర్రాల రాజేందర్ ఇరుగురాళ్ల మహేందర్ ఇరుగురాళ్ల సంతోష్ తదితర సీనియర్ జూనియర్ మహిళా న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఖాజా మైనుద్దీన్ పార్థివదేహానికి నివాళులు.

- మాజీ సర్పంచ్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ అల్లం రమ-నాగేశ్వర్ రావు.



మహబూబాబాద్ /కేసముద్రం /జనవరి 6/అక్షరం న్యూస్ :- కేసముద్రం మున్సిపాలిటీకి చెందిన రైల్వే రిటైర్డ్ ఎంప్లాయ్ ఖాజా మైనుద్దీన్ అనారోగ్యంతో మృతిచెందగా వారి పార్థివదేహానికి పూలమాలలు వేసి, కుటుంబ సభ్యులను పరామర్శించిన కేసముద్రం స్టేషన్ మాజీ సర్పంచ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ అల్లం రమ-నాగేశ్వర్ రావు. వారితోపాటు మాజీ ఉపసర్పంచ్ రఫీ,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లం గణేష్ యాదవ్, బదవత్ సుమన్,ముజ్జు షేక్,తోట అఖిల్,ఎండి సమీర్,వీరన్న, ఎండి నోరొద్దిన్,తదితరులు ఉన్నారు.

# పేరు మార్పు అవసరమా?

• పేరు







**మార్పుతో లబ్ది దారులకు ఒరిగేది ఏమిటి?**

సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా),జనవరి 6 ,అక్షరం న్యూస్.

(మహమ్మద్ యూసుఫ్ అలీ)

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పు పై కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి ఒక మౌలిక ప్రశ్న ఎదురవుతుంది.ఈ పేరు మార్పుతో సామాన్య ప్రజలకు ఒరిగేది ఏమిటి?ఉపాధి పెరుగుతుందా? కూలీల వేతనాలు పెరుగుతాయా? పని దినాలు ఎక్కువ అవుతాయా?లేదా గ్రామీణ పేదల జీవన ప్రమాణం మెరుగుపడుతుందా? ఈ ప్రశ్నలకు ఇప్పటివరకు స్పష్టమైన సమాధానం లేదు. పథకం పేరు మారితే విధానం మారదు, లబ్ధిదారుల సంఖ్య పెరగదు, గ్రామీణ ఉపాధి సమస్యకు కొత్త పరిష్కారం దొరకదు. ప్రజల జీవితం మారదు. మారేది కేవలం రాజకీయ సంకేతాలు మాత్రమే. పైగా ఈ పేరు మార్పు వల్ల రాష్ట్రాలపై అదనపు ఆర్థిక భారం పడే అవకాశముంది. కొత్త పేర్లు, కొత్త బోర్డులు, కొత్త ప్రచారాలు, ఈ ఖర్చులన్నీ చివరకు ప్రజాధనం నుంచే వెళ్తాయి. ప్రజలకు ఉపయోగం లేని ఖర్చులు చేయడం బాధ్యతాయుత పాలనగా చెప్పలేం. ఉపాధి హామీ పథకం గ్రామీణ పేదలకు ఉపాధి హక్కును కల్పించిన చట్టబద్ధమైన పథకం. ఆ పేరును మార్చడం ద్వారా ప్రజల జీవితంలో ఎలాంటి సానుకూల మార్పు రాకపోతే మార్చల్సిన అవసరమేంటి? గత వారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు అసెంబ్లీలో లేవనెత్తిన ప్రశ్న ఇప్పుడు చర్చకు దారి తీసింది "ప్రజలకు లాభం లేని పేరు మార్పు ఎందుకు?" అనే ప్రశ్న,దానికి తోడు దేశానికి అవసరం పేరు మార్పులు కాదు ప్రజలకు కావాల్సింది ఉపాధి భరోసా. ఆర్థిక భద్రత తో పాటు ప్రజల జీవితాలను మెరుగుపరిచే విధానాలు కావాలని ఎమ్మెల్యే నొక్కి చెప్పడం, గ్రామీణ రైతు గా ఈ పథకపు ప్రాముఖ్యత తో పాటు రైతుల మనోభావాలపై తన వైఖరిని స్పష్టంగా వెల్లడించారు. పేరు మార్పు ప్రయత్నాన్ని ఖండిస్తున్నట్లు ప్రకటించడం తో ఇదొక ఎమ్మెల్యే నిరసన కాకుండా గ్రామీణ భారతదేశ లబ్ది దారులు అడుగుతున్న ప్రశ్నగా రూపుదిద్దుకుని దేశవ్యాప్త చర్చ కు దారి తీసింది. కోట్లాది కుటుంబాలకు జీవనాధారంగా నిలిచిన ఈ పథకం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను నిలబెట్టడంలో కీలక పాత్ర పోషించింధి. వలసలను తగ్గించి, గ్రామాల్లోనే పని దినాలు కల్పించిన పథకంగా ఇది చరిత్రలో నిలిచి మేధావి వర్గాల మెప్పు పొందింది.ఈ పథకానికి మహాత్మా గాంధీ పేరు జతకావడం యాధృచ్చికం కాధు శ్రమకు గౌరవం, స్వావలంబన, గ్రామ స్వరాజ్యం వంటి గాంధీ ఆలోచనల సారాంశమే ఈ ఉపాధి హామీ పథకం ఉద్దేశ్యం. అలాంటి పేరును మార్చడం అంటే గాంధీ భావజాలాన్ని ప్రజా జీవితం నుంచి తొలగించే ప్రయత్నంగానే భావించాల్సి ఉంటుంధి.ఇది ప్రజాస్వామ్య ఆత్మకు విరుద్ధమనే విషయాన్ని గ్రహించాలి. పథకాలు కేంద్రం ప్రవేశపెట్టినా, వాటి అమలు భారం రాష్ట్రాలపైనే ఉంటుంది ,రాష్ట్రాలతో సంప్రదింపులు లేకుండా తీసుకునే నిర్ణయాలు వ్యవస్థలను బలహీనపరిచే ప్రమాదముంది . 2005లో ప్రవేశపెట్టిన ఉపాధి హామీ పథకం, గ్రామీణ పేదలకు ఉపాధి హక్కును చట్టబద్ధం చేసిన తొలి ప్రయత్నం. దేశాన్ని ఏకతాటిపై నిలిపిన జాతిపిత పేరును ఓ మహోన్నత పథకం నుంచి వేరు చేయడం గాంధీ ను అభిమానించే కోట్లాది ప్రజల మనోభావాలను పక్కన పెట్టి గాంధీ పేరు తొలగించే ప్రయత్నం చేయడం ఎంత మాత్రం హర్షణీయం కాదు.

## అన్నారుగూడెంలో ఐపి బిల్డింగ్ కై సర్పంచ్ కు వినతి పత్రం అందజేత ..

- కార్యక్రమంకు హాజరైన తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు ..
- సానుకూలంగా స్పందించిన సర్పంచ్ గొడ్ల ప్రభాకర్.




ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ జనవరి 6 (అక్షరం న్యూస్)

అన్నారుగూడెంలో స్వయం సహాయక సేవ సంఘాల ( డ్వాక్రా గ్రూపుల) పాలన సౌలభ్యం కోసం ఐపి బిల్డింగ్ సముదాయాన్ని ఏర్పాటు చేయాలని తల్లాడ ఏపీఎం రవి కుమార్ సంబంధిత క్లస్టర్ సీ సీ సాయమ్మ తో కలిసి సర్పంచ్ గొడ్ల ప్రభాకర్ కు మంగళ వారం ఆ మేరకు వినతి పత్రం అందజేసారు . గ్రామంలో స్వయం సహాయక సేవ సంఘాలు ఎక్కువ మొత్తంలో ఉండటం చేత అందరికి అందుబాటులో ఉండేందుకు ఇంటిగ్రేటెడ్ ఐకేపీ బిల్డింగ్ సముదాయం ఆవశ్యకత ఎంతో ఉందని తద్వార పాలన విధానం సులభతరం అవుతుందని ఈ సందర్భంగా వారు సర్పంచ్ కు వివరించారు. అందుకు సర్పంచ్ సానుకూలంగా స్పందించి దీని నిమిత్తం పెద్దలు తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు,మా కార్య వర్గ సభ్యుల్లో ముఖ్యులు,ఉప సర్పంచ్ కొమ్మినేని వెంకటేశ్వరరావు మరియు మా పాలక మండలి సహకారంతో ఉన్నతాధికారుల దృష్టి కి తీస్తుల్లి సత్వరమే పని కంప్లీట్ అయ్యే విధంగా చర్యలు తీసుకొంటానని ఈ సందర్భంగా ఆయన వారికి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, స్థానిక సర్పంచ్ గొడ్ల ప్రభాకర్,ఏపీఎం రవి కుమార్, పంచాయతీ సెక్రటరీ వెంకటేశ్వరరావు, క్లస్టర్ సీ సీ సాయమ్మ,గ్రామ దీపికలు, పంచాయతీ సహా సిబ్బంది, డ్వాక్రా మహిళలు, స్వయం సహాయక సేవా సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

## చైనా మాంజా వాడితే కఠిన చర్యలు

- **వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి**




కరీంనగర్/వీణవంక/జనవరి 06/అక్షరం న్యూస్:

వీణవంక మండల పరిధిలో చైనా మంజా (నైలాన్ దారాలు) వినియోగం పూర్తిగా నిషేధమని వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి స్పష్టం చేశారు. పండగల సందర్భంగా గాలిపటాలు ఎగరేసే సమయంలో చైనా మంజా వాడటం వల్ల పక్షులు, పశువులు, ద్విచక్ర వాహనదారులు తీవ్రంగా గాయపడే ప్రమాదం ఉందని తెలిపారు. గతంలో చైనా మంజా కారణంగా ప్రాణనష్టం కూడా సంభవించిన ఘటనలు ఉన్నాయని గుర్తు చేశారు.పండగల ఆనందం కోసం ఇతరుల కుటుంబాల్లో విషాదం నింపేలా ప్రవర్తించకూడదని ప్రజలకు సూచించారు. చైనా మంజా తయారీ, అమ్మకం, నిల్వ, వినియోగంలో పాల్గొంటే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను కూడా ఈ విషయంలో జాగ్రత్తగా పర్యవేక్షంచాలని సూచించారు.ప్రజలు సహజమైన పత్తి దారంతో తయారైన మంజాను మాత్రమే వినియోగించి, సురక్షతంగా పండగలను జరుపుకోవాలని ఎస్ఐ ఆవుల తిరుపతి కోరారు. పోలీస్ శాఖకు సహకరించి, ఏమైనా చైనా మంజా విక్రయాల సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## క్రైస్తవ పాస్టర్లకు ఇందిరమ్మ ఇళ్లను కేటాయించాలి..

- టీసీసీ వ్యవస్థాపక అధ్యక్షులు
- ఎం. డేవిడ్ సుదర్శనం..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి 6 (అక్షరం న్యూస్)

నవరాజంలో క్రైస్తవ పాస్టర్లకు ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను కేటాయించాలని తెలంగాణ క్రిస్టియన్ కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షులు బిషఫ్ ఎం. డేవిడ్ సుదర్శనం కోరారు. మంగళవారం కల్లూరులో ఆ సంఘం డివిజన్ స్థాయి సమావేశం పాస్టర్ రత్నాకర్, సుజాత సహకారంతో యుఏఎం చర్చిలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సుదర్శనం మాట్లాడుతూ క్రైస్తవులకు ప్రభుత్వ సంక్షమం పథకాలు, స్మశాన వాటికలు, కమ్యూనిటీ హాల్, తదితర పథకాలను అర్హులైన పాస్టర్లకు అందించాలని కోరారు. అనంతరం ఆయనతోపాటు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం కిరణ్ కుమార్ చేతుల మీదుగా పాస్టర్లకు బ్యాగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీసీసీ బాధ్యులు దేవమందిరం, రాష్ట్ర సలహాదారు నిరీక్షణ రావు, రాష్ట్ర కన్వీనర్ డేవిడ్ పాల్, ఇస్సాకు, పేతురు తదితరులు పాల్గొన్నారు.






## నేరేడ గ్రామంలోఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం...



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 5 వైరా (అక్షరం న్యూస్)

నేరేడ గ్రామంలో వైరా లైన్స్ క్లబ్, లయన్ కంటి ఐ. హాస్పిటల్ ఆధ్వర్యంలో మంగళవారం కంటి వైద్యులు డాక్టర్ జి. రవిచంద్ర ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో సుమారు150 మందికి కంటి పరీక్ష నిర్వహించి, 28 మందికి కంటి ఆపరేషన్స్ గుర్తించారు. ఈ సందర్భంగా నేరేడగ్రామ సర్పంచ్ దూసరి నేతాజీ మాట్లాడుతూ.. పేద ప్రజలకు లయన్ కంటి ఆసుపత్రి చేస్తున్న సేవలను అభినందించారు. లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, లయన్ ఐ హాస్పిటల్ నిర్వాహకులు ఉంద్రు శ్యాంబాబు, డాక్టర్ రవిచంద్ర కంటి ఆసుపత్రి సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రజలు, లైన్స్ క్లబ్ నిర్వాహకులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో హమాలీ కార్మికులకు అన్న ప్రసాదం వితరణ...




ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 6/తల్లాడ (అక్షరం న్యూస్)

తల్లాడ లయన్స్ క్లబ్ అధ్యక్షులు కోడూరు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మంగళవారం ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఏపీ సింగ్ జన్మదినోత్సవం సందర్భంగా తల్లాడ ప్రత్తి హెూల్ సేల్ మార్కెట్ వద్ద హమాలీలకు అన్నప్రసాదం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మరియు డిస్టిక్ జాయింట్ సైక్రటరీదారా శ్రీనివాసరావు , జెడ్ సి బెల్లంకొండ ఆంజనేయులు,, మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఏపీ సింగ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని అంగర్ రిలీఫ్ వీక్ గా ప్రకటించి ఈ వారం రోజులు ప్రతిరోజు అన్న ప్రసాదం వితరణ చేయాలని నిర్ణయించినారు. నాలుగవ రోజు ప్రత్తి మార్కెట్ దగ్గర కార్మికులకు అన్న ప్రసాదం వితరణ డిసి దగ్గుల రాజశేఖర్ రెడ్డి స్పాన్సర్ చేశారు. వారికి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో డిసి వెంకటనారాయణ రెడ్డి, ట్రెజరర్ అనుమోలు సర్వేశ్వరరావు మాజీ సెక్రటరీ కటికి వెంకటేశ్వరరావు, తోట శ్రీనివాసరావు, జి బాలకృష్ణ, తోట మురళి, దాసరి శ్రీను దాసరి నరేష, కేతేపల్లి భాస్కరరావు, పత్తి మార్కెట్ లో గల హమాలి వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా సంక్షమ అభివృద్ధిలో కలిసి పనిచేద్దాం

- **కలెక్టర్ చేతుల మీదుగా టీఎన్జీఓ క్యాలెండర్ ఆవిష్కరణ**



పెద్దపల్లి ప్రతినిధి జనవరి 6 అక్షరం న్యూస్

పెద్దపల్లి జిల్లా టీఎన్జీఓ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన వాల్ క్యాలెండర్ఉ2026 మరియు టేబుల్ క్యాలెండర్ఉ2026లను ఈ రోజు ఐడీఓసీ, పెద్దపల్లి ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీహర్ష గారు ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ శ్రీ కోయ శ్రీహర్ష గారు మాట్లాడుతూ, ముందుగా జిల్లా ప్రభుత్వ ఉద్యోగులందరికీ నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు. పెద్దపల్లి జిల్లాలో ప్రభుత్వ ఉద్యోగులు ప్రజా సంక్షమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని అభినందించారు. ప్రభుత్వ పథకాలు అన్ని వర్గాల ప్రజలకు సమర్థవంతంగా చేరేలా ఉద్యోగులు మరింత కృషి చేయాలని పిలుపునిచ్చారు. విద్యా, వైద్య రంగాలలో జిల్లాను అగ్రగామిగా నిలపాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని పేర్కొన్నారు. ఉద్యోగుల పనితీరు తనకు పూర్తిస్థాయిలో సంతృప్తికరంగా ఉందని తెలిపారు. అనంతరం పెద్దపల్లి జిల్లా టీఎన్జీఓ అధ్యక్షులు, ఉద్యోగఉఉపాధ్యాయ సంఘాల జేఏసీ చైర్మన్ శ్రీ బొంకూరి శంకర్ గారు మాట్లాడుతూ, జిల్లాలోని సమస్త ఉద్యోగుల ఐక్యతకు ఈ టీఎన్జీఓ క్యాలెండర్ ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి టీఎన్జీఓ సంఘం ఎల్లప్పుడూ ముందుంటుందని, ఉద్యోగులు సంఘాలకు బాసటగా నిలిచినప్పుడే హక్కులు సాధించుకోవచ్చని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షురాలు అనిత, కోశాధికారి ఆడెపు శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ కొమురయ్య, పబ్లిసిటీ సెక్రటరీ మహేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు శ్రీ అయిరెడ్డి సందీప్ రెడ్డి, కార్యదర్శి ప్రవీణ్, స్వప్న, శ్రీధర్, విష్ణు, రవి, శ్రీనివాస్, శిల్ప, సౌమ్య, అన్విత, ఉమ, రాజేష్, రజీ, ప్రమోద్, రాజన్న, తిరుపతి, సాధిక్, అఖిల్, నిఖిల్ తదితరులు మరియు టీఎన్జీఓ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి జన్మదిన వేడుకలు



శేరిలింగంపల్లి జనవరి 6 గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి. గంగాధర్ రెడ్డి జన్మదిన వేడుకలు డివిజన్ పరిధిలోని పలు కాలనీలు, బస్తీల్లో అభిమానులు, నాయకులు, కార్యకర్తల మధ్య ఘనంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో తరలివచ్చిన ప్రజలు తమ అభిమాన నాయకుడికి భారీ పూలమాలలు వేసి, శాలువాలు కప్పి, కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వాడవాడల్లో చిన్నా పెద్దా తేడా లేకుండా మహిళలు, యువత, వృద్ధులు ఉత్సాహంగా పాల్గొని తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ ప్రత్యేకంగా హాజరై కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నానక్‌రామ్‌గూడ లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షులు శివ సింగ్ ఆధ్వర్యంలో కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి జన్మదిన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని బీజేపీ పార్టీ నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ జన్మదిన వేడుకలు టీఎన్జీవోస్ కాలనీ, గౌలిదొడ్డి, మంజీరా డైమండ్ హైట్స్, అపర్ణ సైబర్ జోన్, నల్లగండ్ల విలేజ్, గోపనపల్లి, గోపనపల్లి తండా, కేశవ్ నగర్, ఖాజాగూడ, రాయదుర్గం, జీపీఆర్ఏ క్వార్టర్స్, ఎన్టీఆర్ నగర్ తదితర ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ.. తనపై ప్రజలు చూపిస్తున్న అపారమైన ప్రేమకు, నమ్మకానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆశీర్వాదాలే తనకు శక్తి, ప్రేరణ అని పేర్కొంటూ, ప్రజల అవసరాలను తీర్చడమే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే కార్పొరేటర్‌గా పనిచేస్తానని తెలిపారు. ప్రజల ఆశీస్సులతో కార్పొరేటర్‌గా గెలిచి ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకోవడం తనకు గర్వకారణమని పేర్కొన్నారు. ఈ ఐదు సంవత్సరాల కాలంలో గచ్చిబౌలి డివిజన్ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేశామని, రోడ్లు, డ్రైనేజీ, సీసీ రోడ్లు, పారిశుధ్యం, తాగునీటి సమస్యల పరిష్కారం, విద్యుత్ సమస్యల నివారణ, పార్కుల అభివృద్ధి వంటి అనేక ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపామని వివరించారు. ఈ వేడుకలలో గచ్చిబౌలి డివిజన్ ప్రజాప్రతినిధులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, డివిజన్ అధ్యక్షులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, సంక్షమ సంఘాల ప్రతినిధులు, మహిళా నాయకురాళ్లు, అభిమానులు స్థానిక నేతలు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాల ఎన్ఎస్ఎస్ శిబిరం రెండవ రోజు కార్యక్రమాలు




పెద్దపల్లి డౌన్ జనవరి 6 అక్షరం న్యూస్

గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాల ఆధ్వర్యంలో రంగాపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ శిబిరం రెండవ రోజు కార్యక్రమాలు సోమవారం (06-01-2026) కొనసాగాయి. ఈ కార్యక్రమానికి శాతవాహన యూనివర్సిటీ (కరీంనగర్) ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఈ. మనోహర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను ఉద్దేశించి మాట్లాడుతూ, విద్యార్థులు పర్సనాలిటీ డెవలప్‌మెంట్, క్యారెక్టర్ బిల్డప్‌పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. మన వేషధారణ, మాట్లాడే విధానం మన వ్యక్తిత్వాన్ని ప్రతిబింబిస్తాయని, పెద్దల పట్ల వినయ విధేయత కలిగి ఉండాలని తెలిపారు. మనలో ఉన్న చెడు అలవాట్లను విడిచిపెట్టి మంచి మార్గంలో సాగుతూ జ్ఞానాన్ని పెంపొందించుకున్నప్పుడే సమాజంలో గౌరవం లభిస్తుందని అన్నారు. అనంతరం ఎన్ఎస్ఎస్ జెండాను ఆవిష్కరించి ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీలో మద్యపానం, గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు యువత బానిసలవుతున్న తీరును వివరించి, మత్తు పదార్థాలను విడిచిపెట్టాలని నినాదాలు చేస్తూ గ్రామంలో పర్యటించారు. తదుపరి జడ్పీ హైస్కూల్ ఆవరణలో పరిశుభ్రత కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ హైస్కూల్ హెడ్‌మాస్టర్ పి. శారద, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎం. సమద్, అధ్యాపకురాలు ఎన్. ఆమని తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై నోబెల్ పాఠశాల విద్యార్థులకు అవగాహన




పెద్దపల్లి రూరల్ జనవరి 6 అక్షరం న్యూస్

రోడ్డు భద్రతా ఉత్సవాల్లో భాగంగా ఈరోజు పెద్దకలువల గ్రామంలోని నోబెల్ హైస్కూల్‌లో విద్యార్థులకు రోడ్డు భద్రత, దాని ప్రాధాన్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీఓ శ్రీ రంగారావు మాట్లాడుతూ, ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వాహనం నడుపుతున్న సమయంలో మొబైల్ ఫోన్‌లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని సూచించారు. అదేవిధంగా కారు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించి, రోడ్డు నియమాలను పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని వివరించారు. రోడ్డు ప్రమాదంలో ఎవరికైనా ప్రాణహాని జరిగితే ఆ కుటుంబం ఎదుర్కొనే ఆర్థిక, మానసిక సమస్యలను ఆర్టీఓ శ్రీ రంగారావు విద్యార్థులకు ఉదాహరణలతో వివరించి, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతపై బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంబీఐ మసూద్ అలీ, శివ స్వప్న, పాఠశాల కరస్పాండెంట్ మోహన్ రాజా, హెడ్‌మాస్టర్ ప్రణీత్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యవసర శస్త్రచికిత్స విజయవంతం

- **... డాక్టర్లను అభినందించిన సూపరింటెంట్ డాక్టర్ శ్రీధర్**



పెద్దపల్లి ప్రతినిధి జనవరి 6 అక్షరం న్యూస్

పెద్దపల్లి పట్టణానికి చెందిన 40 సంవత్సరాల మహిళ తీవ్ర కడుపు నొప్పితో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుంది. వైద్యులు వెంటనే స్కానింగ్ నిర్వహించగా, గర్భ సంచి పక్కన ఉన్న అండాశయంలో పెద్ద గడ్డ ఉన్నట్టు గుర్తించారు. అనంతరం అవసరమైన అన్ని వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్య బృందం, పరిస్థితి విషమంగా ఉండటంతో అత్యవసర శస్త్రచికిత్స చేపట్టింది. ఈ ఆపరేషన్‌ను వైద్యులు విజయవంతంగా పూర్తి చేశారు. ఈ శస్త్రచికిత్సలో డాక్టర్ అనసూయ, డాక్టర్ భవానిఅబశ్రీశ్రీతో పాటు ఓటి సిబ్బంది కీలకంగా పాల్గొన్నారు. విజయవంతమైన ఆపరేషన్ నిర్వహించిన వైద్య బృందాన్ని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్_. శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ _. శ్రీధర్ మాట్లాడుతూ, పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల క్లిష్టమైన శస్త్రచికిత్సలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రిలో లభిస్తున్న వైద్య సేవలను పూర్తిగా వినియోగించుకోవాలని కోరారు.

## టెక్నికల్ సర్టిఫికేట్ కోర్సు పరీక్షల హాల్ టైట్ డౌన్లోడ్ చేసుకోవాలి

- **. జిల్లా విద్యా అధికారి జి. శారద**

పెద్దపల్లి ప్రతినిధి, జనవరి -06 అక్షరం న్యూస్

టెక్నికల్ సర్టిఫికేట్ కోర్సు పరీక్షల హాల్ టైట్లు డౌన్లోడ్ చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి జి. శారద మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 10 జనవరి 2026 నుండి 13 జనవరి 2026 వరకు నిర్వహించనున్న టెక్నికల్ సర్టిఫికేట్ కోర్సు పరీక్షల హాల్-ట్కిట్లను అధికారిక వెబ్సైట్ ఌఌ.ఎంవ్.వశ్రీఖఅస్త్రుఖ్ఱ.స్త్రశీజ.ఱఅ లో నుంచి అభ్యర్థులు జనవరి 3 నుండి వారి జిల్లా పేరు, ట్రేడ్ కోడతో ట్రేడ్ పేరు, అభ్యర్థి పేరును ఎంచుకోవడం ద్వారా ,అభ్యర్థి పుట్టిన తేదీ (ణణ/వీవీ7) నమోదు చేయడం ద్వారా హాల్ ట్కిట్లను డౌన్లోడ్ చేసుకోవడానికి వీలు కల్పించమనీ, ఏదైనా స్పష్టత కోసం అభ్యర్థులు పెద్దపల్లి జిల్లా విద్యా అధికారి కార్యాలయంలో సంప్రదించవచ్చు అని విద్యాశాఖాధికారి జి. శారద ఆ ప్రకటనలో తెలిపారు.

## నిరుద్యోగ యువతీ యువకులకు వివిధ రంగాలలో ఉచిత శిక్షణ

- **... జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి సంగీత**



పెద్దపల్లి, ప్రతినిధి జనవరి -06 అక్షరం న్యూస్

నిరుద్యోగ యువతీ, యువకులకు వివిధ రంగాలలో ఉచిత శిక్షణ అందించడం జరుగుతుందని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి సంగీత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని నిరుద్యోగ గిరిజన యువతి,యువకులు ఐటిఈఎస్ , లాజిస్టిక్స్, టెలికాం సెక్టార్, వ్యవసాయ సెక్టార్, ఆటోమేటిక్ ఎలక్ట్రానిక్స్ హెల్త్ కేర్ రిటైల్ టూరిజం, హాస్పిటాలిటీ ,బ్యూటీ ,వెల్నెస్, ఫ్యాషన్ మొదలగు వివిధ రంగాలలో ట్రైకార్ సంస్థ హైదరాబాద్ శిక్షణ కల్పిస్తుందని తెలిపారు. ఆసక్తి కలిగిన యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని , ఇతర వివరాలకు కరీంనగర్ జిల్లా గిరిజన అభివృద్ధి కార్యాలయాన్ని సంప్రదించాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# అమెరికా ఉగ్రవాద చర్యలు ఖండిద్దాం

- **బిబిబివేల్పుల కుమారస్వామి, సీఐటీయు జిల్లా అధ్యక్షులు.**

జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

వెనిజులా అధ్యక్షుడు మధురో ను తన భార్యను అక్రమంగా అరెస్టు చేసిన అమెరికా అధ్యక్షులు ట్రంపు కు వ్యతిరేకంగా సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం ప్లకార్డ్స్ లతో గోదావరిఖని మెయిన్స్ చౌరస్తాలో సిఐటియు ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి మాట్లాడుతూ అమెరికా అధ్యక్షులు డోనాల్డ్ ట్రంప్ వెనిజులాలో ఉన్న అపారమైన చమురు నిక్షపాలను తమ వశం చేసుకోవడానికి వెనుజుల దేశం మీద తప్పుడు ప్రచారం నిర్వహించి ఆ దేశ అధ్యక్షులు మధురోను మరియు తన భార్యను అక్రమంగా తన సైన్యాలతో బంధించి న్యూయార్క్ నగరానికి తరలించడం జరిగిందని, ఈ చర్యను ప్రపంచమంతా ఖండిస్తుందని అన్నారు. భారతదేశనికి వెనిజులా చమురు సరఫరా చేసిందని, భారత దేశంతో వెనుజులాకు స్నేహ సంబంధం ఉన్నదని ఇది గుర్తించి భారత ప్రభుత్వం కూడా వెనుజులాకు అండగా ప్రకటన చేయాలని అన్నారు. వెనిజులా దేశం మాదకద్రవ్యాలను అక్రమంగా అమెరికాకు పంపిస్తుందనె నెపంతో వెనుజుల దేశ అధ్యక్షుడిని తన భార్యను కిడ్నాప్ చేశారని,కానీ అసలు కారణం ఆ దేశంలో ఉన్న చమురు నిక్షపాలను అమెరికా దేశం తన వశం చేసుకోవడం అసలైన కారణమని అన్నారు. ఒక ప్రజాస్వామ్య దేశంపై మరో దేశం ఇలా అన్యాయంగా దౌర్జన్యం చేయడం, దాడులు చేయడం సరైంది కాదని అన్నారు. ఇప్పటికైనా ట్రంపు తను చేసిన తప్పును గుర్తించి వెనిజులా అధ్యక్షులు మధురోను మరియు తన భార్యను బేషరతుగా విడిచి పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు గోదావరిఖని పట్టణ కమిటీ కార్యదర్శి మేదరి సారయ్య తో పాటు నెర్వట్ల, ఉపేందర్, నరసయ్య, పరసయ్య,సతీష్,గణేష్,మల్లేష్, రజియా సుల్తానా, రమా, మంజుల, రాజ్యలక్ష్మ,వాసవి, ఇంద్ర తదితరులు పాల్గొన్నారు.




# ఎన్టిపిసి ప్రాంతంలోని అన్ని డివిజన్లు బిజెపి గెలవాలి..

- **రామగుండం ఇంచార్జ్ సంధ్యారాణి**

జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

(బిజెపి) ఎన్టీపీసీ - రామగుండం మండల అధ్యక్షులు,మిట్టపెల్లి సతీష్ కుమార్ ,ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్పొరేషన్ ఎన్నికల సన్నాహక సమావేశ కార్యక్రమానికి బిజెపి రామగుండం ఇంచార్జ్,శ్రీమతి cకందుల సంధ్యారాణిc,ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా,ఆమె పార్టీ,కార్యకర్తలు మరియు కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీ చేయదలచిన ఆశావహులకు దిశా నిర్దేశం చేశారు,రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పార్టీ, బలోపేతానికి ప్రతి కార్యకర్త క్రమశిక్షణతో, సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు,బిజెపి చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు,కేంద్ర ప్రభుత్వ సంక్షమ పథకాలను ప్రజల్లోకి తీసుళ్లడంలో కార్యకర్తల పాత్ర అత్యంత కీలకమని ఆమె పేర్కొన్నారు,ప్రతి బూత్ స్థాయిలో పార్టీని, మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని సూచించారు,ఈ కార్యక్రమంలో, ఎన్టీపీసీ మండల ప్రధాన కార్యదర్శి,ఈదునూరి చిరంజీవి,ఉపాధ్యక్షులు బండారి శ్రీనివాస్,మరియు,మండల పార్టీ,సీనియర్ నాయకులు,తోట కుమారస్వామి,సప్ప నాగరాజు,పల్లికొండ నర్సింగ్,సిలివేరి ఆంజనేయులు,పల్లికొండ భూమయ్య, ఈదునూరి మల్లేష్,ఎన్ రెడ్డి రాజేష్, గౌర్ దీపు,దమరకుంట గణేష్,ఉప్పలంచ శ్రీనివాస్,మేకల సదానందం,అరెందల దుర్గేష్,హరికృష్ణ,బుర్ర నరేష్,రేగొండ సంతోష్,ఇదునూరి శ్రీకాంత్,గాండ్ల శివకృష్ణ,మంతెన శ్రీనివాస్,మంద శ్రీనివాస్,మహాత్మా ఆనంద్,పల్లికొండ పరుశురాం,ఉయ్యాల ఉదయ్,నున్న రజిని,కుమ్మరి కుమార్,శివ,సాయి,నరేష్,శివ,సురేష్, బూత్ అధ్యక్షులు,సీనియర్ నాయకులు,పోటీ చేసే,ఆశావహులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






## శ్రీనిధి స్కూల్ ఆఫ్ఎక్సలెన్స్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకి బంగారు పతకాలు



శేరిలింగంపల్లి అక్షరం ప్రతినిది

. కొండాపూర్ శ్రీరామ్ నగర్ బ్రాంచి కి చెందిన శ్రీనిధి స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ పాఠశాలలో జరిగిన ఎస్.ఓ.ఎఫ్ ఐ.ఈ.ఓ పరీక్షలో అనేకమంది విద్యార్థినీ విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. అందులో భాగంగా వారు బంగారు పతకాలను పొందారు. దీక్షత కొమెరా, అద్వైత్ శ్రీయాన్ పప్పు, స్కంద భార్గవ్ చాటకొండ, వాణిశ్రీ నంద, అనిక చౌరాసియా, సి.హెచ్. ఆయాన్ష్, తేజల్ గుజ్జారి, సాన్వి శ్వేతాబ్, సాయి సాత్విక్ దంగేటి, వైష్ణవి గ్రంధి, చేతన్ ప్రజ్వల్, శ్రీరామ్ రెడ్డి గోలి, ఈ విద్యార్థులు బంగారు పథకాలు పొందినందుకు పాఠశాల యాజమాన్యం పాఠశాల ప్రిన్సిపల్ సుధా విద్యార్థిని, విద్యార్థులు మెరిట్ లో సాధించిన బంగారు పతకాల పట్ల హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు. ఇలాగే ఇంకా అందరూ విద్యార్థిని, విద్యార్థులు బాగా చదివి వారి ప్రతిభను చాటాలని వారిని వెన్ను తట్టిప్రోత్సహించారు.

## బాలికలు అన్ని రంగాలలో ముందుండాలి..

- **జిల్లా సంక్షమ శాఖ అధికారి లక్ష్మరాజం**



రాజన్న సిరిసిల్ల, జనవరి -6 (అక్షరం న్యూస్):

బాల వివాహ ముక్త్ భారత్ లో భాగంగా సిరిసిల్ల పట్టణంలోని చంద్రంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా మహిళా శిశు సంక్షమ శాఖ సాధికారికత కేంద్రం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షమ అధికారి లక్ష్మరాజం హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా బాలికల విద్యకు తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన పలు కార్యక్రమాలను వివరించారు. బాలికల రక్షణ కోసం షీ టీంలు యంగ్ ఇండియా స్కూల్స్ గృహజ్యోతి ఉచిత విద్యుత్తు ఉచిత సిలిండర్ ఉచిత బస్సు రవాణా సౌకర్యం ఇందిరమ్మ ఇల్లు లాంటి అనేక పథకాలను మహిళల పేర్లమీద ఇస్తున్నారని వివరించారు. అలాగే బాలికలు చదువుకుని ఈ సమయంలో ఉన్నత లక్ష్యలపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ సందర్భంగా బాలికలకు పలు రకాలైన చట్టాలు మహిళల కోసం ప్రత్యేకించబడిన చట్టాలు వాటి అమలు గురించి వివరించారు. అలాగే బాలికల కోసం ప్రభుత్వం చేపట్టిన అనేక కార్యక్రమాలను గురించి అవగాహన కల్పించారు. ఉపాధ్యాయుల సహాయ సహకారాలతో జీవితంలో ఉన్నత లక్ష్యలను ఏర్పరచుకొని వాటిని సాధించడానికి స్వల్పకాలిక లక్ష్యలు దీర్ఘకాలిక లక్ష్యలుగా విభజించుకుని ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారికత కేంద్రం కోఆర్డినేటర్ రోజా,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్జీవో సంస్థల ప్రతినిధులు జెండర్ స్పెషలిస్ట్ దేవిక పాల్గొన్నారు.

## నూతన సంవత్సర డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ




కాల్వ శ్రీరాంపూర్/పెద్దపల్లి జిల్లా/జనవరి 6 అక్షరం న్యూస్:

మండల జడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాల మరియు మండలంలోని మొట్లపల్లి పాఠశాలల నందు నూతన సంవత్సర డిటిఎఫ్ డైరీ, క్యాలెండర్ల ను ఆవిష్కరించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక సర్పంచ్ తుల మనోహర్రావు, వార్డు సభ్యులు గాదర్లమొండయ్య ,మండల విద్యాధికారి సిరిమల్లె మహేష్, డిటిఎఫ్ మండల శాఖ అధ్యక్షులు బి మహేందర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి వెంకటరమణ, శ్రీరాంపూర్ ఉన్నత పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు వెంకటేష్, మొట్లపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండ శ్రీధర్ గౌడ్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పులి శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల సిబ్బంది ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగినది.

## పశు వైద్య సేవలు వినియోగించుకోవాలి..

- **మల్యాలలో ఉచిత పశు వైద్య శిబిరం**



కాల్వ శ్రీరాంపూర్/పెద్దపల్లి జిల్లా/జనవరి 6/అక్షరం న్యూస్:

మండలంలోని మల్యాల గ్రామంలో మంగళవారం పశువైద్య శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం ఏర్పాటు చేశారు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పశువైద్య సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పశువైద్యాధికారి సురేష్ అన్నారు ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తున్న పాడి పశువుల పెంపకంతో ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు ఆవులకు, గేదెలకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి సురేష్, సూపర్వైజర్ జానీ, సిబ్బంది అశోక్, గోపాలమిత్ర సురేష్, స్థానిక సర్పంచ్ సదా శివరెడ్డి, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు మరియు రైతులు పాల్గొన్నారు

## తాడిచెట్టు పైనుంచి పడి గీత కార్మికుడు గాయాలు

పెద్దపల్లి రూరల్ జనవరి 6 అక్షరం న్యూస్

పెద్దపల్లి మండలం కుర్మపల్లి గ్రామానికి చెందిన గీత కార్మికుడు తోడేటి బాపు గౌడ్ తాడిశెట్టి పైనుండి కిందపడి తీవ్ర గాయాల పాలయ్యాడు. ఆయన వెంటనే పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య చికిత్సలు చేపిస్తున్నారు. నిరుపేద గీత కార్మిక కుటుంబానికి చెందిన బాపు గౌడును ప్రభుత్వం ఆదుకోవాలని రాగినేడు మాజీ ఎంపీటీసీ తోడేటి తిరుపతి గౌడ్ డిమాండ్ చేశారు.



## ఏపీపీగా దూడం వెంకటసాంబమూర్తి నియామకం

పెద్దపల్లి ప్రతినిధి, డిసెంబర్ 06 అక్షరం న్యూస్బీ

పెద్దపెల్లి సీనియర్ సివిల్ జడ్జి మరియు అసిస్టెంట్ సెషన్స్ కోర్టుకు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్(ఏపీపీ)గా సీనియర్ నాయ్యవాది దూడం వెంకట సాంబమూర్తి నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వం తరుపున పోలీస్ క్రిమినల్ కేసుల్లో వాదనలు వినిపించనున్నారు. ప్రభుత్వ ప్రయోజనాల పరిరక్షణకు అనుగుణంగా న్యాయపరమైన వ్యవహారాల్లో తగిన చర్యలు చేపట్టనున్నారు. ఈ సందర్బంగా తన నియామకానికి కృషి చేసిన మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే విజయ రమణారావు, గోపగాని సారయ్య గౌడ్, నూగిళ్ళ మల్లయ్య, పెద్దపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు లకిడి భాస్కర్, బార్ సీనియర్ మరియు తోటి న్యాయవాదులకు కృతజ్ఞతలు తెలిపారు.




## పదోన్నతి పొందిన తహసిల్దారుని సన్మానించిన కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు రాజు

కాల్వ శ్రీరాంపూర్/పెద్దపల్లి జిల్లా/ జనవరి 6 అక్షరం న్యూస్:

మండల తహసిల్దార్ జగదీశ్వరరావు డిప్యూటీ కలెక్టర్ గా పదోన్నతి పొందిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గీస రాజు మండలంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గజనవేన సదయ్య, వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.



## వెనెజువెలా అధ్యక్ష భవనం వద్ద కాల్పులు

### మాకు సంబంధం లేదని ప్రకటించిన అమెరికా

కారకాస్,జనవరి6(అక్షరం న్యూస్)

వెనెజువెలా రాజధాని కారకాస్‌లోని అధ్యక్ష భవనం వద్ద భారీ కాల్పులు, పేలుళు కలకలం రేపాయి. అధ్యక్షుడు నికోలస్ మదురోను యూఎస్ భద్రతా సిబ్బంది అరెస్ట్ చేసి తీసుకెళ్లిన తరువాత వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షురాలిగా డెల్సీ రోడ్రిగ్జ్ ప్రమాణం స్వీకారం చేశారు. ఇది జరిగిన గంటల వ్యవధిలోనే అంటే సోమవారం రాత్రి సమయంలో కారకాస్‌లోని అధ్యక్ష భవనంపై గుర్తు తెలియని డ్రోన్ సంచరించింది. దీనిని గమనించిన భద్రతా దళాలు.. డ్రోన్‌పై అటాక్ చేశాయి. భారీగా కాల్పులు జరిపాయి. ప్రస్తుతం అక్కడ వాతావరణం ప్రశాంతంగా ఉన్నట్లు సమాచారం. కాగా, ఈ కాల్పులకు ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ఇదిలాఉంటే.. ఈ కాల్పుల ఘటనకు అమెరికాకు సంబంధం లేదని వైట్‌హౌస్ నుంచి ఒక ప్రకటన వచ్చింది. డ్రోన్ విషయంలో అమెరికా ప్రమేయం ఏమాత్రం లేదని ప్రకటనలో పేర్కొంది వైట్‌హౌస్. ఇకపోతే అమెరికా డెల్టా ఫోర్స్ సైన్యం జనవరి 3వ తేదీన వెనెజువెలాపై దాడి చేసి ఆ దేశ అధ్యక్షుడు నికోలస్ మదురోను, ఆయన భార్య సిలియా ఎ÷-లోర్స్‌ను కస్టడీలోకి తీసుకుంది. తాజాగా నికోలస్ మదురోను, ఆయన భార్య సిలియాను అమెరికా అధికారులు న్యూయార్క్ కోర్టులో ప్రవేశపెట్టారు. కోర్టులో మదురో తన వాదనలు వినిపిస్తూ.. తాను ఏ తప్పూ చేయలేదని, తనను కిడ్నాప్ చేశారని జడ్జి ముందు స్టేట్‌మెంట్ ఇచ్చారు. మదురోపై ఉన్న నార్కో టెర్రరిజం ఆరోపణలను జడ్జి ఆల్విన్ హెల్లర్ స్టీన్ చదివి వినిపించగా.. అందుకు మదురో సమాధానం ఇస్తూ, తాను నిర్దోషినని, తనకు ఏమీ తెలియదని జవాబు ఇచ్చారు. అంతకు ముందు మదురోను కోర్టుకు తీసుకెళ్తున్న విజువల్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఆ వీడియోలో మదురో కుంటుతున్నట్టు నడుస్తున్నారు. మదురో చేతికి సంకెళ్లు వేసి ఉన్నాయి. బూడిద రంగు ట్రాక్‌సూట్ ధరించి ఉన్న ఆయన సాయుధ ట్రక్కు నుంచి దిగి నెమ్మదిగా హెలికాప్టర్ వైపు నడుస్తున్నారు. ఆ వీడియో చూసిన వాళ్లు మదురోకు గాయాలు అయినట్టు అనుమానిస్తున్నారు. మదురో ఇప్పటికీ తనను తాను వెనెజువెలా అధ్యక్షుడిగా న్యాయమూర్తికి పరిచయం చేసుకున్నారు. తాను అక్కడ కిడ్నాప్‌నకు గురయ్యానని చెప్పారు. కాగా, మదురో భార్య సిలియా ఫ్లోర్స్ కూడా న్యాయమూర్తికి తన వాదన వినిపించారు. తాను ఏ తప్పు చేయలేదని, పూర్తిగా అమాయకురాలినని జవాబు ఇచ్చారు. కాగా, మదురోపై మోపిన అభియోగాలను క్షుణ్ణంగా పరిశీలించిన జడ్జి ఆల్విన్ హెల్లర్ స్టీన్.. తదుపరి విచారణను మార్చి 17కు వాయిదా వేశారు.

## పరకామణి కేసులో హైకోర్టు కీలక వ్యాఖ్యలు

### ప్రమేయం ఉన్న పోలీసులపై క్రిమినల్ కేసులు నమోదుకు ఆదేశం





అమరావతి,జనవరి6(అక్షరం న్యూస్)

తిరుమలలో సంచలనం సృష్టించిన పరకామణి కేసులో ఏపీ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ కేసులో ప్రమేయం ఉన్న పోలీసు అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని హైకోర్టు ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. పరకామణి కేసుపై మంగళవారం హైకోర్టులో విచారణకు రాగా.. కేసు దర్యాప్తులో ముందుకు సాగాలని సీఐడీ, ఏసీబీని న్యాయస్థానం ఆదేశించింది. కౌంటింగ్ అంశంలో టేబుల్ ఏర్పాట్లపై సూచనలివ్వాలని హైకోర్టు స్పష్టం చేసింది. నిందితులతో కొందరు పోలీసులు చేతులు కలిపినట్లు సీఐడీ నివేదికలో స్పష్టంగా ఉందని.. వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. చోరీ కేసు మినహా సీఐడీ, ఏసీబీ దర్యాప్తులో తేలిన ఇతర అంశాలపై దర్యాప్తు కొనసాగించుకోవచ్చని తేల్చిచెప్పింది. తదుపరి విచారణను హైకోర్టు జనవరి 8 వాయిదా వేసింది. కాగా.. ఈ కేసులో అప్పటి సీఐ జగన్ మోహన్ రెడ్డి, టూటౌన్ సీఐ చంద్రశేఖర్‌తో పాటు నిందితుడు రవికుమార్ ఆస్తులను పరిశీలించిన ఎస్ఐ లక్ష్మీ రెడ్డికి కూడా ప్రమేయం ఉన్నట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో ఇప్పటికే ఈ ముగ్గురు పోలీసు అధికారులను పోలీస్ శాఖ వీఆర్‌కు పంపించింది. అయితే ఈ కేసుతో ప్రమేయం ఉన్న పోలీసులపై చర్యలు తీసుకోవాలన్న హైకోర్టు ఆదేశాలతో ఈ ముగ్గురిపై ఏపీ సీఐడీ కేసు నమోదు చేసే అవకాశం ఉంది. అలాగే ఈ కేసుకు సంబంధించి కొన్ని పత్రాలను తారుమారు చేశారనే అభియోగాలు ఎదుర్కుంటున్న వన్‌టౌన్ సీఐ విజయ్‌కుమార్‌పై కేసు నమోదు చేస్తారా? లేదా? అన్న దానిపై ఉత్కంఠ నెలకొంది.

## ఆస్పత్రిలో చేరిన సోనియా గాంధీ

### శ్వాసకోస సంబంధ సమస్యలతో చేరిక



న్యూఢిల్లీ,జనవరి6((అక్షరం న్యూస్)

కాంగ్రెస్ పార్లమెంటరీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ అస్వస్థతకు గురయ్యారు. ఈ క్రమంలో ఆమెను కుటుంబ సభ్యులు హుటాహుటిన ఆస్పత్రిలో చేర్పించారు. సోనియాగాంధీ తీవ్రమైన దగ్గుతో బాధపడుతున్న నేపథ్యంలో ఆమెను వైద్యులు పర్యవేక్షణలో ఉంచారు. ఆస్పత్రి వర్గాల సమాచారం ప్రకారం.. సోనియా గాంధీకి సీనియర్ పల్మనాలజిస్ట్ పర్యవేక్షణలో చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి స్థిరంగానే ఉన్నట్లు తెలుస్తోంది. ఢిల్లీలో నెలకొన్న తీవ్ర వాయు కాలుష్యం కారణంగానే సోనియా గాంధీకి ఈ అనారోగ్యం ఏర్పడినట్లు ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి. కాలుష్య స్థాయిలు పెరగడంతో శ్వాసకోశ సంబంధిత సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశం ఉందని వైద్యులు సూచించారు. వైద్యుల సూచనల మేరకు సోనియాగాంధీకి అవసరమైన పరీక్షలు నిర్వహిస్తున్నారు. పరిస్థితిని నిశితంగా వైద్యులు గమనిస్తున్నట్లు సమాచారం. కాగా గతంలోనూ సోనియాగాంధీ పలు ఆరోగ్య సమస్యలతో ఆస్పత్రిలో చికిత్స పొందిన విషయం తెలిసిందే.

# రాజకీయ అవినీతికి శిక్ష ఏదీ ?

హైదరాబాద్,జనవరి6 (అక్షరం న్యూస్)

రాజకీయ అవినీతికి శిక్షలు లేకుండా పోయాయి. విచారణలు ఏళ్లకు ఏళ్లు సాగుతుంటాయి. ఆధారాలు ఉండవు. ఉన్నా వాటిని మాయం చేస్తారు. భారతదేశంలో రాజకీయ అవినీతి కారణంగా రాజకీయ పార్టీలు ఆడిందే ఆటగా సాగుతోంది. ఉభయ తెలుగు రాష్ట్రాలను తీసుకుంటే విభజన తరవాత ఉమ్మడి ఎపి నష్టపోయినంతగా గతంలో ఏ రాష్ట్రం కూడా నష్టపోలేదు. ఈ విభజన కేవలం కెసిఆర్ కుటుంబాన్ని, జగన్ కుటుంబాన్ని మాత్రమే కోటీశ్వరులను చేసింది. విభజనతో తెలంగాణ దగాపడ్డదన్నది ముమ్మాటికీ నిజం. ఉద్యమకారుల ముసుగులో నాటి పాలకులు వ్యూహాత్మకంగా ప్రజలను నమ్మించి మోసం చేశారు. ఈ క్రమంలో అప్పులు చేసి రెండు రాష్ట్రాలను అప్పుల ఊబిలోకి నెట్టారు. బంగారు తెలంగాణ, ధనిక తెలంగాణ అంటూ కెసిఆర్ తడిబట్టతో గొంతు కోశారు. వీరి నేరాలను రుజువు చేసేదెవరు? ఎందుకంటే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో రెండేళ్లయినా కెసిఆర్ అవినీతిపై విచారణ జరగడం లేదు. ఏ కేసులోనూ అవినీతిని రుజువు చేసే చర్యలు చేపట్టలేదు. అలాగే చంద్రబాబు నాయుడు కూడా జగన్ అవినీతి వ్యవహారాలపై మాట్లాడడం లేదు. విచారణలు జరగడం లేదు. జగన్‌ను తిట్టిపోయ డమే తప్ప చేసిదేమీ లేదు. దీనిని బట్టి రాజకీయ పార్టీలు అవగాహనతో ఉంటున్నాయన్న అనుమానం ప్రజల్లో ఉంది. అయితే తాజాగా కవిత తన సొంత కుటుంబం పైనా, బిఆర్ఎస్ వ్యవహారాల పైనా చేసిన ఆరోపణలు పరిశీలిస్తే.. గత పదేళ్లుగా ప్రజలు ఇవే అంశాలపై చర్చించారు. తెలంగాణ ఏర్పడ్డ తరవాత ఎంతగా నష్టపోయామో కుమిలిపోయారు. అందుకే కెసిఆర్‌ను ఓడించి సంబర పడ్డారు. అయితే ఇప్పుడ చెబుతున్న విషయాలపై ఆనాడు కవిత వేటికీ స్పందించలేదు. లక్షల కోట్లకు కెసిఆర్ కుటుంబం, ఆయన అనుచరులు, ఆనాటి మంత్రులు, ఇలా అంతా పడగలెత్తారు. కానీఒక్కటంటే ఒక్కటి కూడా బయటకు రాలేదు. ఓ ఉద్యోగి వేయి రూపాయలు లంచం తీసుకుంటే పట్టుకుంటున్న పోలీసులు కూడా వారిని పట్టుకునే ప్రయత్నం చేయడం లేదు. దీనిపై కేంద్రం కూడా నాలుగు రాళ్లు వేసి ఊరుకుంటుందే తప్ప పట్టించుకోవడం లేదు. ఇలా ఏళ్లుగా అవినీతి కేసుల నుంచి రాజకీయ పార్టీల నేతలు సమర్థంగా తప్పించు కుంటున్నారు. లాలూ ప్రసాద్ యాదవ్ కేసే ఇందుకు పెద్ద ఉదాహరణ. తాజాగా కెసిఆర్ తనయ కవిత ఇప్పుడు సంచలన ఆరోపణలు చేశారు. ఎంతగా అవినీతి జరిగిందో తెలియచేశారు. తండ్రి, బావ అన్నలతో పాటు ఆనాటి మంత్రులు ఎవరెవరు ఎంతగా మేశారో చెప్పారు. వీటి ఆధారంగా చర్యలు తీసుకోవాల్సి ఉంది. దీనిపై బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచంద్రరావు కూడా స్పందించి, చర్యలకు డిమాండ్ చేశారు. ఇప్పుడు నిజాయితీ నిరూపించుకోవాల్సిన బాధయత సిఎం రేవంత్‌పై ఉంది. అవినీతి పట్ల ఆచన వైఖరి ఏంటన్నది తెలియాలి. తెలంగాణ వచ్చాక మంచి జరుగుతుందని ప్రజలకు ఆశ ఉండేదని, కానీ, వారి ఆశలన్నింటినీ పదేళ్ల కాలంలో అడియాసలు చేశారని కవిత స్వయంగా ప్రకటించారు. ఉద్యమకారులకు గుర్తింపు ఇవ్వలేదు సరికదా.. తెలంగాణ కోసం పోరాడిన లక్షలాదిమంది ఉద్యమకారులకు గౌరవం కూడా దక్కలేదు. చివరికి, అమర వీరుల స్మారక స్థూపం, అంబేద్కర్ విగ్రహం నిర్మాణంలోనూ అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. బీఆర్ఎస్ నుంచి బయటకు వచ్చిన తరవాత ఆమె తరచూ అవినీతిపై ఆరోపణలు చేస్తూ వచ్చారు. తనది ఆత్మగౌరవ పోరాటమని, ఆస్తుల పంచాయితీ కాదని అంటోంది. అయితే ఆస్తుల పంచాయితీ అని ఇప్పుడు స్పష్టంగా తేలిపోయింది. ఎందుకంటే లక్షల కోట్ల అవినీతి సొమ్మును దాచుకుని తనకు వాటా ఇవ్వలేన్న బాధతోనే ఆమె బయటకు వచ్చారు. లేదా ఆస్తి అడిగితే గెంటివుంటారు. ఈ రెంటిలో ఏదో ఒకటి అయివుంటుంది. అందుకే ఆమె బాధను మింగలేక తన తండ్రి కేసీఆర్‌పైనా, ఆయన పాలనపైనా తీవ్ర ఆరోపణలు చేశారు. కొద్ది రోజులుగా తనలో దాచుకున్న ఆక్రోశాన్ని వెళ్లగక్కుతూ భావోద్వేగానికి గురయ్యారు. కొత్తగా వచ్చినవాళ్లు, ఉద్యమంతో సంబంధం లేని వాళ్లు సైతం తెలంగాణ ఉద్యమంలో తన పాత్ర ఏమిటని ప్రశ్నిస్తున్నారని, అందుకే ఈ విషయాలు చెబుతున్నానని కవిత వ్యాఖ్యానించారు. ఇక కాళేశ్వరం కెసిఆర్ ఎటిఎంగా మారిందని స్వయంగా ప్రధాని మోడీ, అమిత్ షాలు పదేపదే ఆరోపించారు పదేళ్లలో రూ.1.89 లక్షల కోట్లు ఖర్చు చేసి 14 లక్షల ఎకరాలకే నీళ్లు ఇచ్చారని, అవే డబ్బులతో 25 లక్షలమంది పేదలకు ఇళు ఇవ్వవచ్చునని తాజాగా కవిత కూడా వ్యాఖ్యానించారు. ఉద్యమకారుల సమస్యలు కేసీఆర్‌కు చేరకుండా అడ్డుగోడ కట్టారని విమర్శించిన కవిత ఆనాడు తానూ ఓ సిఎం కూతురుగా, ఎంపిగా ఉన్నానన్న విషయం మరచి పోయారు. ఈ విషయాలన్నీ ఆనాడే అంతర్గతంగా అయినా లేవనెత్తి ఉంటే వాటికి విలువ ఉండేది. తెలంగాణలో అవినీతి లేని పారదర్శక విధానాన్ని చూడాలనుకున్నామని, కానీ జరగలేదని కవిత వ్యాఖ్యానించారు. అంటే కెసిఆర్ అవినీతి పాలన నిజమే అని కవత చెప్పేశారు. పారదర్శకత అన్నది ముసుగు అన్నది కూడా తేలిపోయింది. పార్టీలో, ప్రభుత్వంలో జరుగుతున్న అవినీతిని కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోయిందని కవిత వెల్లడించారు. కొంతమంది ప్రజా ప్రతినిధులు చేస్తున్న అవినీతిని అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు లేవని వివరించారు. అమరజ్యోతి, సచివాలయం, అంబేద్కర్ విగ్రహం, కలెక్టరేట్ల నిర్మాణంలో అవినీతి జరిగింది. సిద్దిపేట, సిరిసిల్లలో కట్టిన కలెక్టరేట్లు ఒక్క వర్షానికే మునిగిపోయాయి. 1969 ఉద్యమకారులనూ గుర్తించలేదు. నీళ్లు, నిధులు, నియామకాల ట్యాగ్‌లైన్‌కు గండికొట్టేశారు. ఇసుక దందాల కారణంగా నేరెళ్ల లాంటి దురాగతాలు జరిగాయని, అయినా అప్పట్లో చర్యలు తీసుకోలేదని తెలిపారు. తెలంగాణ వచ్చాక కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ వ్యవస్థను రద్దు చేయకపోగా పెంచి పోషించారని తప్పుబట్టారు. ధర్నా చౌక్‌ను తీసేయాలని నిర్ణయించినప్పుడు తాను వ్యతిరేకించానని, తెలంగాణ వచ్చాక ధర్నా చౌక్ ఎందుకని.. అన్ని సమస్యలనూ పరిష్కరిస్తామని కేసీఆర్ చెప్పారని, కానీ, అవేవీ అమలు కాలేదని తప్పుబట్టారు. మొత్తంగా కవిత తను చేసిన ఆరోపణలకు కట్టుబడి ఉండాలి. తన వద్ద ఉన్న ఆధారాలను ప్రభుత్వానికి లేదా విచారణకు సమర్పించాలి. తెలంగాణకు జరిగిన అన్యాయాలపై గళమెత్తాలి. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే బాధలు పోతాయన్న వాదనలు తప్పని తేలింది. ఆంధ్రావాళ్లను అన్యాయంగా నిందించిన తెలంగాణ ఉద్యమకారులు ఇప్పుడు కళ్లు తెరవాలి. అసలు ద్రోహులు తెలంగాణ వారే అని గుర్తించి మరో ఉద్యమానికి సిద్ధం కావాలి.

# సోయా కొనుగోళ్లపై ఆందోళన

- బిఆర్ఎస్ పిలుపుతో జిల్లా బంద్
- స్వచ్ఛందంగా వాణిజ్య సంస్థల మద్దతు
- మాజీ ఎమ్మెల్యే జోగు రామన్న అరెస్ట్



ఆదిలాబాద్,జనవరి6(అక్షరం న్యూస్)

ప్రభుత్వం వెంటనే సోయా కొనుగోళ్ల చేపట్టాలని మంగళవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో బంద్‌కు బీఆర్ఎస్ పిలుపునిచ్చింది. దీంతో పట్టణంల వ్యాపార, వాణిజ్య సంస్థలు స్వచ్ఛందంగా బంద్ పాటించాయి. పట్టణంలో బిఆర్ఎస్ బైక్ ర్యాలీ నిర్వహించింది. ఈ క్రమంలో ఆర్టీసీ డిపో ఎదుట ధర్నా నిర్వహించడానికి మాజీ మంత్రి జోగు రామన్నతో పాటు బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. జోగు రామన్న ఆధ్వర్యంలో ఈ బంద్ నిర్వహించారు. సోయా కొనుగోలులో ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే రైతులకు గిట్టుబాటు ధరలు, సరైన రాయితీలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈక్రమంలో ఆర్టీసీ డిపో వద్ద పోలీసు బలగాలు భారీగా మోహరించాయి. జోగు రామన్నతో సహా పలువురు నేతలను పోలీసులు అరెస్ట్ చేశారు. జోగు రామన్న ఆధ్వర్యంలో ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో సోయా కొనుగోలుపై బంద్ నిర్వహించాలని పిలుపునిచ్చారు. గత కొంత కాలంగా సోయా రైతులు పడుతున్న ఇబ్బందులపై పోరాటం చేస్తున్నారు. ముఖ్యంగా సోయా కొనుగోలులో గిట్టుబాటు ధరలపై సరైన ఆధారిత విధానాలు లేకపోవడంపై పోరాడుతున్నారు. ఈ నేపథ్యంలోనే బంద్‌కి పిలుపునిచ్చారు. ఈ క్రమంలో బస్సుల రాకపోకలను నేతలు అడ్డుకున్నారు. ఆర్టీసీ డిపో వద్దకు పోలీసులు భారీగా చేరుకున్నారు. ఆందోళన చేస్తున్న జోగు రామన్నతో సహా పలువురు నేతలను అరెస్టు చేశారు.

జోగురామన్న తమ పోరాటాన్ని విస్తృతం చేయడంలో భాగంగా ఆదిలాబాద్ ఆర్టీసీ డిపో ఎదుట ధర్నా చేపట్టారు. ఈ ధర్నాలో పాల్గొన్న బీఆర్ఎస్ నేతలు మీడియాతో మాట్లాడారు. అన్నదాతలకు సరైన గిట్టుబాటు ధరలు కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ప్రస్తుత విధానాలకు వ్యతిరేకంగా తమ పోరాటాన్ని కొనసాగిస్తామని తెలిపారు. రైతన్నల సమస్యలను గుర్తించి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. రైతుల సమస్యలపై తాము పోరాడుతుంటే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తమపై కక్ష పూరితంగా వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు. రైతులు సరైన గిట్టుబాటు ధరలేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అన్నదాతలకు న్యాయం చేసేవరకు తాము పోరాడు తామని బీఆర్ఎస్ నేతలు స్పష్టం చేశారు. ఈ ధర్నా కార్యక్రమం పెద్దఎత్తున జరుగుతున్న సమయంలో పోలీసులు భారీ బలగాలతో ఆర్టీసీ డిపో వద్దకు చేరుకున్నారు. ప్రజల మౌలిక హక్కులపై అడ్డగోలుగా ఇబ్బందులు కలిగించకుండా జాగ్రత్త తీసుకోవాలని వారిని హెచ్చరించారు. అయితే, ఆందోళన చేస్తున్న జోగు రామన్నతో సహా మరికొంతమంది నేతలను అరెస్టు చేశారు. ఈ ఘటనతో ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు



నెలకొన్నాయి. ఆందోళనల నేపథ్యంలో జోగు రామన్నతో పాటు బీఆర్ఎస్ నేతలను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ క్రమంలో పోలీసులకు, గులాబీ శ్రేణులకు మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. పోలీసులు ఏకపక్షంగా వ్యవహరించడం సరికాదని మండిపడ్డారు. తాము శాంతియుతం గా ధర్నా చేస్తుంటే పోలీసులు ఎందుకు అరెస్ట్ చేస్తున్నారని బీఆర్ఎస్ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.



# పేద విద్యార్థులు చదువుకోలేరు చదువు కోనుక్కోవాలి






- నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని పోరాడుతాం
- సావిత్రిబాయి స్ఫూర్తితో శాస్త్రీయ విద్యా విధానం కోసం ఉద్యమిస్తాం
- ఐద్వా జాతీయ మహాసభలను జయప్రదం చేయండి..
- హైదరాబాదులో జనవరి 25 నుంచి 28 వరకు జాతీయ మహాసభలు
- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ యం.మమత

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 6/ వైరా (అక్షరం న్యూస్) భారత దేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో నూతన విద్యా విధానం - 2020 పేరుతో విద్యారంగంపై జరుగుతున్న దాడికి వ్యతిరేకంగా శాస్త్రీయ విద్యా విధానం కోసం ఉద్యమించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ యం.మమత పిలుపునిచ్చారు. నూతన విద్యా విధానం పేరుతో విద్యారంగంపై జరుగుతున్న దాడిని అరికట్టాలని, పేద కుటుంబాల విద్యార్థులు చదువు కోనుక్కోని చదువుకోలేరని, కులవృత్తులు చేసుకుని బ్రతకాల్సిన పరిస్థితులు వస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఐద్వా వైరా డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) 14వ జాతీయ మహాసభల సందర్భంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో "నూతన విద్యా విధానం - నేటి సవాళ్లు" అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రి భాయి పూలే చిత్రపటానికి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎల్.నవీన జ్యోతి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఐద్వా వైరా డివిజన్ నాయకురాలు మచ్చా మణి అధ్యక్షతన జరిగిన సెమినార్ లో యం.మమత మాట్లాడుతూ నూతన విద్యా విధానం - 2020 పేరుతో జరుగుతున్న విద్యా ప్రయివేటీకరణ, కార్పొరేటీకరణ, కాషాయీకరణకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. నాడు మనువాదం, మూఢాచారాలకు వ్యతిరేకంగా సావిత్రిబాయి పూలే పోరాటం సాగించారని, మహిళల చదువు కోసం, సమానత్వం కోసం, హక్కుల కోసం సావిత్రి భాయి పూలే జీవితాంతం కృషి చేశారని గుర్తు చేశారు. మహిళల జీవితాల్లో విప్లవాత్మక మార్పుల కోసం ఆమె తన జీవితాన్ని పూర్తిగా అంకితం చేసి పోరాడిన విధానం నేటి మహిళలందరికీ ఆదర్శనీయం అన్నారు. నూతన విద్యా విధానం పేరుతో ప్రభుత్వ పాఠశాలలను మూసివేస్తున్నారని, కళాశాలల ఫీజులు భారీగా పెంచుతున్నారని తెలిపారు. దీనివలన ప్రభుత్వ విద్యా రంగం, బాలికల విద్య ప్రమాదంలో పడుతుందని, ఇటువంటి చర్యలతో సమాజంలో మహిళల విద్యాభివృద్ధి కుంటుపడుతుందని అన్నారు. ఐద్వా లక్ష్యలైన స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, సమానత్వం, మహిళా విముక్తి కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. మహిళలంతా సమిష్టిగా పోరాడి హక్కులు సాధించుకోవాలని సూచించారు. అబశ్రీశ్రీ హైదరాబాదులో జరిగే అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) 14వ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని యం.మమత పిలుపునిచ్చారు. జనవరి 25న హైదరాబాద్ లోని ఎన్టీఆర్ గ్రౌండ్ లో భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని తెలిపారు. ఈ మహాసభలు 'సామ్రాజ్యవాదాన్ని ఎదిరించండి - మనువాదాన్ని ఓడించండి ఉ మహిళా హక్కులను కాపాడండి' అనే నినాదంతో సాగుతాయని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో తొలిసారి జరిగే ఐద్వా జాతీయ మహాసభలు, బహిరంగ సభకు మహిళలు పెద్ద ఎత్తున తరలి రావాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా వైరా డివిజన్ కార్యదర్శి గుడిమెట్ల రజిత, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి.ప్రవీన్, ఐద్వా డివిజన్ సహాయ కార్యదర్శి తోట కృష్ణవేణి, ప్రభుత్వ జూనియర్ కళాశాల స్టాప్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.




# కొత్తగూడెం ఏరియా 5 ఇంక్లైన్ సివిల్ డిపార్ట్మెంట్ పంప్ హౌస్ నందు దొంగల బీభత్సం..!





**తీవ్రంగా ఖండించిన ఐఎన్టియుసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్.**

భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / జనవరి 6 /అక్షరం న్యూస్-: సివిల్స్ డిపార్ట్మెంట్ 5 ఇంక్లైన్ పంప్ హౌస్ నందు రాత్రి దొంగలు బీభత్సం సృష్టించారు.. తలుపులు పగలగొట్టి అక్కడే పని చేసున్న పంప్ డ్రైవర్ మీద రాళ్లతో దాడి చేశారు, ఈ విషయం తెలిసిన వెంటనే కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి. రజాక్ ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీస్కుళ్లి మళ్లీ ఇలాంటి చర్యలు పునారా వృతం కాకుండా వెంటనే అక్కడ రక్షణ గోడ, నిర్మించాలని, సరిపడ లైట్స్ ను పెంచాలని, సరైన రూమ్స్ ఏర్పాటు చేయాలని, సివిల్ ఏ.జి.ఎం దృష్టికి తీసుకొనివెళ్లి అన్ని సమస్యలు పరిష్కరించా లని కోరడం జరిగింది..దొంగల ముఠా మీద వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మలికార్జున్, కోమరయ్ మల్లారపు, ,దాసరద్, నాగేశ్వర్రావు, టీ.వెంకటేశ్వర్లు, జల్లి కిరణ్, రెడ్డి, విజయ్, శ్రీపాల్ రెడ్డి, అమర్ లాల్, కొమురయ్య, డిఎల్ఆర్ కార్మికులు పాల్గొన్నారు.




# బీసీసీఐకి నష్టమా లేక ఐసీసీకి నష్టమా?



టీ20 వరల్డ్ కప్ 2026లో తమ మ్యాచ్‌లను భారత్‌కు వెలుపల నిర్వహించాలని బంగ్లాదేశ్ కోరుకుం టోంది. భద్రతా కారణాలను చూపుతూ బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు తమ జట్టును భారత్‌కు పంపడానికి నిరాకరించింది. పాకిస్థాన్ మ్యాచ్‌లు ఇప్పటికే శ్రీలంకలో జరగనున్నాయి. ఇప్పుడు బంగ్లాదేశ్ మ్యాచ్‌లు కూడా ఆతిథ్య దేశమైన భారత్‌లో జరగకపోతే, బీసీసీఐకి ఏదైనా నష్టం జరుగుతుందా? ముందుగా, టీ20 వరల్డ్ కప్ 2026 అనేది ఒక ఐసీసీ ఈవెంట్ అని అర్థం చేసుకోవడం ముఖ్యం. అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ నిర్వహించే ఈవెంట్‌లో టిక్కెట్లు, స్పాన్సర్‌షిప్, బ్రాడ్‌కాస్ట్ నుంచి వచ్చే ఆదాయం నేరుగా బీసీసీఐకి వెళ్లదు, అది వరల్డ్ కప్ ఆతిథ్య దేశమైనప్పటికీ. ఈవెంట్ నుంచి వచ్చే ఆదాయాన్ని ఐసీసీ బిజినెస్ కార్పొరేషన్ చూసుకుంటుంది. ఆతిథ్య బోర్డు, అంటే బీసీసీఐ పాత్ర టీ20 వరల్డ్ కప్ నిర్వహణ, కార్యకలాపాల వరకు మాత్రమే పరిమితం అవుతుంది. టీ20 వరల్డ్ కప్ 2026 ద్వారా బీసీసీఐ ఆదాయం మ్యాచ్ డే సర్ప్లస్, స్పాన్సర్‌షిప్ నుంచి వస్తుంది. అందువల్ల, బంగ్లాదేశ్ మ్యాచ్‌లను భారత్‌కు వెలుపల షిఫ్ట్ చేస్తే, బీసీసీఐ ఆదాయంపై పెద్దగా ప్రభావం ఉండదు. బీసీసీఐకి నష్టం జరిగినా, అది మ్యాచ్ డే-ఎకనామిక్స్‌కు మాత్రమే పరిమితం అవుతుంది. టీ20 వరల్డ్ కప్ షెడ్యూల్ ఇప్పటికే విడుదలైనందున, ఆటగాళ్లు, కోచింగ్, ఇతర సహాయక సిబ్బందితో సహా ఇతర అధికారుల బస, విమాన బుకింగ్‌లు ముందే జరుగుతాయి. ప్రస్తుత షెడ్యూల్ ప్రకారం బంగ్లాదేశ్ మ్యాచ్‌లు కోల్‌కతా, ముంబైలో జరగాల్సి ఉంది. ఇప్పుడు బంగ్లాదేశ్ మ్యాచ్‌లు షిఫ్ట్ అయితే, అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం ఆటగాళ్లు, ఇతర సిబ్బందికి హొటల్ బుకింగ్, విమాన ప్రయాణం వంటి ఖర్చులను ఐసీసీ భరిస్తుంది. అందువల్ల, బంగ్లాదేశ్ మ్యాచ్‌లు భారత్‌కు వెలుపల షిఫ్ట్ అయితే, వారితో ఆడే జట్ల ఆటగాళ్లు కూడా వేరే వేదికలకు ప్రయాణించాల్సి ఉంటుంది. దీనివల్ల కొంతవరకు ఐసీసీ ఖర్చు పెరగవచ్చు, కానీ బీసీసీఐ లేదా ఆ దేశ క్రికెట్ బోర్డుకు కాదు. టీ20 వరల్డ్ కప్ 2026 ప్రస్తుత షెడ్యూల్ ప్రకారం, బంగ్లాదేశ్ గ్రూప్ జలో ఇంగ్లాండ్, ఇటలీ, నేపాల్, వెస్టిండీస్‌తో ఉంది. బంగ్లాదేశ్ తన మొదటి మ్యాచ్‌ను ఫిబ్రవరి 7న వెస్టిండీస్‌తో ఆడనుంది.

# 13 సిక్సర్లు 12 ఫోర్లతో అమన్ రావు విశ్వరూపం



హైదరాబాద్ ఓపెనర్ అమన్ రావ్ విజయ్ హజారే ట్రోఫీలో బెంగా ల్‌పై డబుల్ సెంచరీ సాధించాడు. ఇన్నింగ్స్ చివరి బంతికి సిక్సర్ కొట్టి తన 200 పరుగు లు పూర్తి చేసుకున్నాడు. అమెరికా లో జన్మించిన అమన్ ఇప్పుడు భారత దేశవాళీ క్రికెట్‌లో దుమ్ము రేపుతున్నాడు. విజయ్ హజారే ట్రోఫీ ప్రస్తుత ఎడిషన్‌లో గ్రూప్ స్టేజ్ ఆరో రౌండ్‌లో హైదరాబాద్ బెంగాల్‌తో తలపడింది. సౌరాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో బెంగాల్ టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ ఎంచుకుంది. అమన్ రావ్, రాహుల్ సింగ్ హైదరాబాద్‌కు మంచి ఆరంభాన్ని ఇచ్చారు. వీరిద్దరూ మొదటి వైట్‌కు శతక (104) భాగస్వామ్యం నెలకొల్పారు. రాహుల్ 65 పరుగులు చేసి ఔటయ్యాడు. అమన్_ప్టెన్ తిలక్ వర్మతో కలిసి రెండో వైట్‌కు 87 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పాడు. 38వ ఓవర్‌లో ఒక పరుగు తీసి 108 బంతుల్లో తన సెంచరీని పూర్తి చేసుకున్నాడు. ఇది అమన్‌కు లిస్ట్ ఏ క్రికెట్‌లో మొదటి సెంచరీ. దీనిని పూర్తి చేసిన తర్వాత అతను దూకుడుగా బ్యాటింగ్ చేయడం ప్రారంభించాడు. తదుపరి 100 పరుగులు కేవలం 46 బంతుల్లోనే సాధించాడు. చివరి ఓవర్ నడుస్తున్నప్పుడు, అమన్ తన డబుల్ సెంచరీని పూర్తి చేయలేడేమో అనిపించింది. ఆకాష్‌దీప్ వేసిన చివరి ఓవర్‌లో, చివరి బంతికి ముందు అతను 194 పరుగులతో ఉన్నాడు. అప్పుడు సిక్సర్ కొట్టి తన డబుల్ సెంచరీని పూర్తి చేసుకున్నాడు. అమన్ 154 బంతుల్లో 200 పరుగులు చేశాడు, ఇందులో 13 సిక్సర్లు, 12 ఫోర్లు ఉన్నాయి. అమన్ రావ్ జూన్ 2, 2004న మాడిసన్‌లో జన్మించాడు. మేడిసన్ అమెరికాలోని విస్కాన్సిన్ రాష్ట్రంలో ఒక నగరం. అమన్ ×ూా 2026లో రాజస్థాన్ రాయల్స్ జట్టులో కనిపించనున్నాడు.

# భద్రాద్రి జిల్లాలో దుస్సా జనార్ధన్ ఎన్నికల ప్రచారం




భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / జనవరి 6/అక్షరం లీగల్ న్యూస్ – : భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కొత్తగూడెం, భద్రాచలం బార్ అసోసియేషన్ హాల్లో అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ, దేవదానం గార్ల ఆధ్వర్యంలో తెలంగాణ బార్ కౌన్సిల్ నెంబర్ గా పోటీ చేస్తున్న దుస్సా జనార్ధన్ ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ తెలంగాణ బార్ అసోసియేషన్ మెంబర్ గా ఐ ఏ ఎల్ తరుపున ప్రస్తుతం పోటీ చేస్తున్న దుస్సా జనార్ధన్ న్యాయవాదుల సమస్యలపై మాట్లాడుతూ న్యాయవాదుల ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని న్యాయవాదులను కోరారు. దుస్సా తో పాటుగా ఐఏ ఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యలమోలు ఉదయ భాస్కరరావు బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బాగమ్ మాధవరావు, ఉపాధ్యక్షులు గోపికృష్ణ, సీనియర్ న్యాయవాదులు పోసాని రాధాకృష్ణమూర్తి, గౌరీ శంకర్ ,కూరపాటి అశోక్, ఏక స్వామి, ఐ ఏ ఎల్ రాష్ట్ర నాయకులు మునిగడప వెంకటేశ్వర్లు, ఉప్పు శెట్టి సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మకు అక్షరమాలతో వయోజన విద్యాభివృద్ధి

- అక్షరాలు నేర్చుకోవడానికి వయస్సుతో సంబంధం లేదు
- ఉల్లాస్ కేంద్రాలను సందర్శించిన డిప్యూటీ ట్రైనీ కలెక్టర్ విలాయత్



మంచిర్యాల జిల్లా /?దండేపల్లి / జనవరి 6/ అక్షరం న్యూస్ –
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ః అమ్మకు అక్షరమాలః కార్యక్రమం ద్వారా వయోజన విద్యను అభివృద్ధి చేసేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని డిప్యూటీ ట్రైనీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ పేర్కొన్నారు. మంగళవారం జిల్లాలోని దండేపల్లి మండలం గుడిరేవు గ్రామంలో నిర్వహిస్తున్న ఃఉల్లాస్ః అక్షరాస్యత కేంద్రాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్, మండల ప్రత్యేక అధికారి చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా సంక్షమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్‌లతో కలిసి కేంద్రాల పనితీరును పరిశీలించారు.లి?చదువుకు వయస్సు అడ్డంకి కాదు:లిఈ సందర్భంగా డిప్యూటీ ట్రైనీ కలెక్టర్ మాట్లాడుతూ.. అక్షరాలు నేర్చుకోవడానికి, విద్యను అభ్యసించడానికి వయస్సుతో సంబంధం లేదని స్పష్టం చేశారు. 15 నుండి 60 సంవత్సరాల లోపు నిరక్షరాస్యులందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని చదువుకోవాలని పిలుపునిచ్చారు. అప్పుడే సమాజంలో తగిన గౌరవం లభిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.లి?100 రోజుల్లో అక్షరాస్యులుగా..జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్ మాట్లాడుతూ.. ఉల్లాస్ కేంద్రాలకు వచ్చే ప్రతి ఒక్కరూ 100 రోజుల్లో పూర్తిస్థాయి అక్షరాస్యులుగా మారేలా ప్రణాళికలు రూపొందించామన్నారు.ఈ కార్యక్రమ విజయం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు జిల్లా అధికార యంత్రాంగం శ్రమిస్తోందని తెలిపారు.
?అనంతరం, కేంద్రాల్లో చదువుకుంటున్న మహిళలతో అధికారులు ముచ్చటించారు. చదువు పట్ల తమకు కలుగుతున్న ఆనందాన్ని, అభిప్రాయాలను మహిళలు అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సమన్వయకర్త, హెచ్‌ఎం బుచ్చన్న, జిల్లా క్వాలిటీ ఎడ్యుకేషన్ అధికారి సత్యనారాయణమూర్తి, ఎంఆర్‌పి జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా బోలగం ఫనికిషోర్ నియామకం



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/జనవరి-06(అక్షరం న్యూస్)
అఖిల భారతీయ విద్యార్థి పరిషత్( ఏబీవీపీ) తెలంగాణ 3,4,5, రోజులలో జరిగిన 44వ రాష్ట్ర మహాసభలలో ని ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా బోలగం ఫనికిశోర్ ను రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రావుల కృష్ణ నియమించారు. బోలగం ఫనికిషోర్ గతంలో ముస్తాబాద్ నగర కార్యదర్శి గా సిరిసిల్ల జిల్లా ఎస్ ఎఫ్ డి క న్వీనర్ గా అనేక విద్యారంగా సమస్యల పైన ఉద్యమలు చేసాడు, ఈ సందర్భంగా ఫనికిషోర్ కి పలువురు శుభాకాంక్షలు తెలిపారు, ఫనికిషోర్ మాట్లాడుతూ తనపైన నమ్మకం తో తనని నియమించిన పెద్దలకు ధన్యవాదములు తెలిపారు. అదే విదంగా విద్యార్థులందరిని జాతీయ భావం వైపు నడిపిస్తానని విద్యారంగా సమస్యలతో పాటుగా స్థానిక సమస్యలపైన పోరాటం చేస్తానని అన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించిన జిల్లా వైద్యాధికారి- డా.ఎస్.అనిత





మంచిర్యాల జిల్లా/ మంచిర్యాల /జనవరి 6 /అక్షరం న్యూస్–
మంచిర్యాల జిల్లాలోని అంగరాజుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. అనిత మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు.
ఈ సందర్భంగా ఆశాడి కార్యక్రమంలో భాగంగా ఆశా ఆరోగ్య కార్యకర్తలతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొని, ఆరోగ్య సేవల అమలుపై పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఐఎల్‌ఆర్‌డీ ఫ్రిజ్‌లు, వ్యాక్సిన్ నిల్వలను పరిశీలించి, వ్యాక్సిన్లు తగిన ఉష్ణోగ్రతలో భద్రపరచాలని, వ్యాక్సిన్ క్యారియర్లను సురక్షతంగా వినియోగించాలని సూచించారు.పిల్లల టీకాల వివరాలు పూర్తిగా నమోదు చేసి, అన్ని రకాల వ్యాక్సిన్లు అందుబాటులో ఉంచుకోవాలని ఆశా కార్యకర్తలను ఆదేశించారు. గర్భవతుల నమోదు, మాతాఉశిశు సంరక్షణ కార్డులో వివరాల నమోదు, హైరిస్క్ గర్భవతులను గుర్తించి 102 వాహనం ద్వారా ఉచిత వైద్య సేవలు అందించి స్కానింగ్ కేంద్రాలకు తరలించాలని సూచించారు.అదేవిధంగా ఫార్మసీ విభాగంలో మందుల నిల్వలను పరిశీలించి, అవసరమైన ఔషధాలు అందుబాటులో ఉంచుకోవాలని, కుక్కకాటు, పాముకాటు మందులు, అత్యవసర ఔషధాలు తప్పనిసరిగా నిల్వ ఉంచాలని ఆదేశించారు. సమ్మక్కఉసారక్క జాతర నేపథ్యంలో అవసరమైన వైద్య శిబిరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.ఎక్స్‌పైరీ అయిన మందుల వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేసి, ఈ-సంజీవని పోర్టల్‌లో అప్‌డేట్ చేయాలని తెలిపారు. ఆశా కార్యకర్తలు తమ పరిధిలోని గ్రామాల్లో ఇంటింటికి తిరిగి ప్రజలకు వైద్య సేవలు అందిస్తూ అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.
అసంక్రమణ వ్యాధులైన బీపీ, షుగర్ వంటి వ్యాధిగ్రస్తులను గుర్తించి మందులు అందించడంతో పాటు, జీవనశైలి మార్పుల ద్వారా వచ్చే వ్యాధులపై అవగాహన కల్పించాలని తెలిపారు. ముఖ్యంగా కాలేజీ విద్యార్థులలో మానసిక ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రజలలో మానసిక ఆరోగ్యంపై చైతన్యం తీసుకురావాలని సూచించారు. లింగ నిర్ధారణ పరీక్షలు చట్ట విరుద్ధమని, ఆడబిడ్డ ప్రాముఖ్యతను తల్లిదండ్రులకు వివరించి బేటీ బచావో ఉ బేటీ పడావో కార్యక్రమంపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. లింగ నిర్ధారణకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.
వాతావరణ మార్పుల కారణంగా వచ్చే దగ్గు, జలుబు, జ్వరాల వంటి వ్యాధులకు తగిన మందులు అందిస్తూ, ముఖ్యంగా వృద్ధులు, గర్భవతులు, బాలింతలు, చిన్నపిల్లలకు ప్రత్యేక అవగాహన కల్పించాలని జిల్లా వైద్యాధికారి సూచించారు.


# హత్యాయత్నం కేసులో నిందితుడి అరెస్ట్ కారు, సెల్‌ఫోన్ స్వాధీనం

**వివరాలు వెల్లడించిన మందమర్రి పోలీసులు.**



మంచిర్యాల జిల్లా /మందమర్రి /జనవరి 6/అక్షరం న్యూస్–
పాత కక్షల నేపథ్యంలో బెల్లంపల్లికి చెందిన యువకుడిపై పథకం ప్రకారం హత్యాయత్నానికి పాల్పడ్డ కేసులో ఒక నిందితుడిని మందమర్రి పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడి నుంచి ఒక కారు, సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను మందమర్రి ఎస్.ఐ. మంగళవారం వెల్లడించారు.?ఘటన నేపథ్యం:?బెల్లంపల్లి, బూడిదగడ్డ బస్తీకి చెందిన గొర్ల అఖిల్‌కు, అదే ప్రాంతానికి చెందిన ఆశ సంతోష్ (అలియాస్ పప్పు), నరేష్‌లకు మధ్య పాత గొడవలు ఉన్నాయి. ఈ క్రమంలో అఖిల్‌ను అంతమొందించాలని వారు పథకం వేశారు. ఇందుకోసం ఈవెంట్ కోఆర్డినేటర్‌గా పనిచేస్తున్న కొంతెం భార్గవ్ (25) సహాయం తీసుకున్నారు. భార్గవ్ తన స్నేహితుల ద్వారా రెండు స్విఫ్ట్ డిజైర్ కార్లను అద్దెకు తీసుకుని నిందితులకు అందజేశాడు.లి?హత్యాయత్నం జరిగిందిలా..?జనవరి 5వ తేదీన అఖిల్ మందమర్రిలోని సీనియర్ క్లబ్ వద్దకు వస్తున్నాడనే సమాచారంతో నిందితులు రెండు కార్లలో అక్కడికి చేరుకున్నారు. అఖిల్ కారు దిగగానే ఆశ సంతోష్ తన కారుతో బలంగా ఢీకొట్టి, అనంతరం దాడి చేసేందుకు ప్రయత్నించారు. అయితే అఖిల్ అప్రమత్తంగా వ్యవహరించి అక్కడి నుంచి తప్పించుకోవడంతో ప్రాణాపాయం తప్పింది. పథకం విఫలం కావడంతో నిందితులు అక్కడి నుంచి పరారయ్యారు.లి?పోలీసుల దర్యాప్తు – అరెస్ట్:
?బాధితుడి ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన పోలీసులు సాంకేతిక ఆధారాల సాయంతో విచారణ చేపట్టారు. ఈ క్రమంలో మంగళవారం ఒక కారులో ప్రయాణిస్తున్న కొంతెం భార్గవ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతడిని విచారించగా నేరానికి సంబంధించిన విషయాలను అంగీకరించాడు. నిందితుడి నుంచి గ్రే కలర్ స్విఫ్ట్ డిజైర్ కారు (టి ఎస్ 19 ఈ 6440) మరియు సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు.లి?పరారీలో ప్రధాన నిందితులు:?ఈ కేసులో ప్రధాన నిందితులైన ఆశ సంతోష్, నరేష్‌తో పాటు మరో ముగ్గురు ప్రస్తుతం పరారీలో ఉన్నారని ఎస్.ఐ. తెలిపారు. వారి కోసం రవికుమార్ పర్యవేక్షణలో, మందమర్రి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో రెండు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు ముమ్మరం చేసినట్లు పేర్కొన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా పోలీసులు హెచ్చరించారు.

# శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఎమ్మెల్యే గడ్డం వినోద్ కు ఘన స్వాగతం



మంచిర్యాల జిల్లా / బెల్లంపల్లి / జనవరి 6/ అక్షరం న్యూస్–
విదేశీ పర్యటనను విజయవంతంగా ముగించుకుని మంగళవారం ఉదయం 3.00 గంటలకు ఇండియాకు చేరుకున్న మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్‌కు హైదరాబాద్‌లోని శంషాబాద్ ఎయిర్‌పోర్టులో కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా బెల్లంపల్లి కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. విదేశీ పర్యటనలో చేపట్టిన కార్యక్రమాలు, అభివృద్ధి అంశాలపై నాయకులతో ఎమ్మెల్యే సానుకూలంగా మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మత్తమారి సూరిబాబు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కారుకూరి రామచందర్, టీపీసీసీ ప్రచార కమిటీ కన్వీనర్ నాతరి స్వామి, దావ రమేష్, కటకం సతీష్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.


# రహదారి భద్రత నిబంధనలను ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.**



మంచిర్యాల జిల్లా / మందమర్రి / జనవరి 6 /అక్షరం న్యూస్ –
రహదారి భద్రత నిబంధనలను ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని మందమర్రి మండలంలో గల టోల్ ప్లాజా వద్ద 37 వ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు – 2026 పురస్కరించుకొని నిర్వహించిన కార్యక్రమంలో బెల్లంపల్లి ఎ.సి.పి. రవికుమార్, జాతీయ రహదారుల సంస్థ జి.ఎం.(టి) �d పి.డి._.ఎన్. అజయ్ మణికుమార్ లతో కలిసి వాహనదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రహదారి భద్రత నిబంధనలను ప్రతి ఒక్కరు పాటించాలని, సురక్షతంగా గమ్య స్థానాలకు చేరుకోవాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాలలో ఎక్కువగా యువత మరణానికి గురవుతున్నారని, ట్రాఫిక్ నియమాలను పాటించకపోవడం ప్రమాదాలకు ప్రధాన కారణంగా తెలుస్తుందని తెలిపారు. వాహనాన్ని వేగంగా నడపడం, పరిమితికి మించి లోడ్ తో ప్రయాణించడం కారణంగా వాహనాలు అదుపు తప్పుతాయని, అందువలన ప్రమాదం జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్లు నడిపేవారు సీట్ బెల్ట్ లేకుండా ప్రయాణించడం, జాతీయ రహదారిపై వాహనాలను నిలుపుదల చేయడం, పశువులను రహదారిపైకి వదలడం చేయవద్దని, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని, తద్వారా ప్రమాదాలను నియంత్రించవచ్చని తెలిపారు. జాతీయ రహదారుల సిబ్బంది రహదారి నియమ, నిబంధనలను పాటించేలా వాహనదారులకు అవగాహన కల్పించాలని, రహదారులపై పని చేసే సిబ్బంది సైతం పని చేసే సమయంలో సేఫ్టీ కిట్స్ ధరించాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ సరైన కండిషన్ లో ఉన్న వాహనాన్ని మాత్రమే ఉపయోగించాలని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, డ్రైవింగ్ చేస్తూ మొబైల్ లో మాట్లాడవద్దని, ట్రాఫిక్ భద్రత నియమాలను పాటించాలని తెలిపారు. జిల్లాలో రహదారి ప్రమాదాల నివారణకు విస్తృత స్థాయిలో తనిఖీలు చేపడుతున్నామని, రహదారులపై వేగ నియంత్రణ కొరకు చర్యలు తీసుకోవడంతో పాటు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి వాహనదారులకు తెలిసే విధంగా సూచికలు ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మండల అధికారులను కలిసిన గ్రామపంచాయతీ నూతన పాలకవర్గం



కరీంనగర్/ఇల్లందకుంట/జనవరి 06/అక్షరం న్యూస్:
ఇల్లందకుంట మండలం పరిధిలోని చిన్న కోమటి పల్లి గ్రామంలో నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ పాలకవర్గం, మంగళవారం రోజున గ్రామ సర్పంచ్ మూడేడ్ల కుమారస్వామి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని మండల అధికారులను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సంజీవ్, వార్డ్ మెంబర్స్, గుత్తికొండ రాంబాబు, మూడేడ్ల రవీందర్, మూడేడ్ల మహేష్, స్వామి, బుక్క వీరయ్య, నెల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# చైనా మాంజా విక్రయంపై నిషేధం




**ఎస్ ఐ గణేష్**

రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/జనవరి-06(అక్షరం న్యూస్)

ముస్తాబాద్ మండలం లో చైనా మాం జా (నైలాన్/ప్లాస్టిక్ పూతతో తయారు చేసిన ప్రమాదకర మాంజా) వినియోగం, విక్రయాలపై నిషేధం అమలులో ఉందని ముస్తాబాద్ ఎస్ ఐ గణేష్ ఓ ప్రకటనలో తెలిపారు. నిషేధాన్ని ఉల్లంఘించి విక్రయించే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. చైనా మాంజా కారణంగా పిల్లలు, యువకులు, పాదచారులు, బైక్‌పై వెళ్లేవారు తీవ్రంగా గాయపడుతున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయని, ముఖ్యంగా మెడ, ముఖం, చేతులకు గాయాలవుతున్నాయన్నారు.విక్రయాలపై తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. తనిఖీల్లో మాంజా బయటపడితే క్రిమినల్ కేసులు నమోదు చేసి, అవసరమైతే అరెస్టులు కూడా చేస్తామని హెచ్చరించారు. నిషేధాన్ని ఉల్లంఘించిన వ్యాపారుల లైసెన్సులు రద్దు చేయించడంతో పాటు, దుకాణాలు, గోదాములను సీజ్ చేస్తామన్నారు. ఎక్కడైనా చైనా మాంజా విక్రయాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలన్నారు

## మహిళ సంఘాల ఆధ్వర్యంలో నూతన సర్పంచ్, ఉప సర్పంచ్ కీ సన్మానం



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జనవరి -06(అక్షరం న్యూస్ )

ముస్తాబాద్

మండలం చీకోడ్ గ్రామంలో నూతనంగా సర్పంచ్ గా బాధ్యతలు చేపట్టిన బొమ్మన ఆంజనేయులు ఉప సర్పంచ్ ఆసా రంజిత్ కుమార్ లను గ్రామ మహిళా మండల అధ్యక్షులు,సభ్యులు ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా మహిళా సంఘాల ప్రతినిధులు ఇరువురికి శాలువా కప్పి పూలమాలలతో అభినందనలు తెలియజేశారు ఈ సందర్బంగా సర్పంచ్ మాట్లాడు తు మూడు వి ఓ ల కలసి గ్రామ ఐక్య సంఘ భవనం రు, 10లక్షలరూపాయల .ఆర్.జి.ఎస్ ( - మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం) నిధులతో భవన నిర్మాణం చేపడతామని తెలిపారు గ్రామ సమస్యలు ఏమైనా ఉంటే మహిళ సంఘ సభ్యులు తమ దృష్టికి తీసుకురావాలని వారు కోరారుప్రజలకు తనపై నమ్మకం ఉంచి గెలిపించినందుకు మహిళా సంఘాల నేతలకు కృతజ్ఞతలు తెలిపారు చీకోడ్ గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దరమే తమ లక్ష్యమని వారు పేర్కొన్నారు

ఈ సందర్భంగా మహిళా సంఘ సభ్యులు సర్పంచ్ ఉప సర్పంచ్ లకు కృతజ్ఞతలు తెలిపారుఈ కార్యక్రమం లో సీసీ శోభన్ బాబు మాజీ ఎంపిటిసి కొప్పు లక్ష్మణ్, గ్రామ కార్యదర్శి బాలకిషన్ మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు

## సకాలంలో అభివృద్ధి పనులను పూర్తి చేయాలి



- ..జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- విద్యాశాఖ లో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతి పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి ప్రతినిధి, జనవరి -06 అక్షరం న్యూస్;

పెద్దపల్లి జిల్లాలో విద్యాశాఖలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో విద్యా శాఖ లో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతి పై సంబంధిత అధికారులతో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి రివ్యూ నిర్వహించారు.

ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి టి.జి.ఈ.డబ్ల్యూ.ఐ.డి.సి ద్వారా జిల్లాలో మంజూరైన అభివృద్ధి పనులు నాణ్యతతో సకాలంలో జరిగేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో జడ్పీహెచ్ఎస్ పాఠశాలలు, ఆదర్శ పాఠశాలలు, కేజీబీవీ లలో మంజూరు చేసిన వివిధ అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేయాలని అన్నారు.జిల్లాలో చేపట్టిన పీఎం శ్రీ పాఠశాల అభివృద్ధి పనులు, యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణ పనులు, జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల, 10 కోట్ల రూపాయలతో గోదావరిఖని లోని శాతవాహన యూనివర్సిటీ అడ్మిన్ బ్లాక్ నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ ఆదేశించారు. శాతవాహన యూనివర్సిటీ అడ్మిన్ బ్లాక్ రాబోయే విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి పూర్తి చేసేలా కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు. అభివృద్ధి పనులకు క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, నిర్మాణ పురోగతి వివరాలను నిరంతరం మానిటరింగ్ చేయాలని అన్నారు. అభివృద్ధి పనులకు అవసరమైన భూముల బదలాయింపు ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి శారద, అకాడమిక్ మానిటరింగ్ అధికారి పి.ఎం. షేక్, టీ.జి.ఈ. డబ్ల్యు.ఐ.డి.సి. ఈ.ఈ.అశోక్ కుమార్,జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కల్పన తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు రాణి రుద్రమదేవి లయన్స్ క్లబ్ 100 రోజులు స్నాక్స్ అందజేత



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )జనవరి 06: మండలంలోని ఖిలాషాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షలు రాయనున్న విద్యార్థులకు వంద రోజుల పాటు స్నాక్స్ అందజేసే కార్యక్రమాన్ని రాణి రుద్రమ లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ 320 ఎఫ్ వారు మంగళవారం ప్రారంభించారు. అలాగే పదవ తరగతి పరీక్షలు రాయనున్న 40 మంది విద్యార్థులకు పరీక్ష రుసుము, పరీక్ష ప్యాడ్లు, కంప్యూటర్ ల్యాబ్ కు18 కుర్చీలు అందజేశారు. అంగన్వాడీ కేంద్రంలో పాల పంపిణీ చేయడంతో పాటు డ్రాయింగ్ పోటీలలో విజేతలయిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. కార్యక్రమమంలో క్లబ్ అధ్యక్ష రాలు డాక్టర్ రోహిణి, రిజినల్ చైర్మన్ పొన్నాల సంయుక్త, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భారత రవీందర్, డాక్టర్ ఉషారాణి, చంద్రకళ, నర్సింహా రెడ్డి, సరాబు శ్రీనివాస్, పంచాక్షరీ, శ్రీనివాస్ రెడ్డి, ప్రసన్న రాణి, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు

## గిరిజన మహిళ ప్రమాదానికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలి

- అనుమతులు లేకుండా ఇసుక తవ్వకాలు చేపట్టిన వారిపై చర్యలేవి!!??
- జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్.



భద్రాద్రి కొత్తగూడెం / లక్ష్మదేవిపల్లి / జనవరి 6 /అక్షరం న్యూస్- : లక్ష్మదేవిపల్లి మండలంలోని చాతకొండ బిసి కాలనీలో ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుక తవ్వకాలు చేపట్టడమే కాకుండా గిరిజన మహిళ ప్రమాదానికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జై భీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ డిమాండ్ చేశారు. ఇసుక లోడ్ చేస్తుండగా ప్రమాదానికి గురై జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చుంచుపల్లి తండాకు చెందిన అజ్మీరా పద్మను పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో అనుమతులు లేకుండా విచ్చల విడిగా అక్రమ ఇసుక రవాణా చేస్తున్నా పట్టించుకునే నాథుడు లేడని విమర్శించారు. గిరిజన మహిళకు ప్రమాదం జరిగి కాలు ఎముక రెండు చోట్ల విరిగి వారం రోజులు కావస్తున్నా మహిళకు మెరుగైన వైద్యం అందించకుండా అధికార పార్టీ అండదండలతో మహిళను ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించి చేతులు దులుపుకున్నారని ఇది సరైంది కాదన్నారు. జిల్లా కేంద్రంలో యదేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా ఎక్కడ పడితే అక్కడ ఇసుక నిల్వలు ఏర్పాటు చేసుకుంటున్నా అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తుందన్నారు. అధికారులు వెంటనే స్పందించి అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణాకు పాల్పడటమే కాకుండా గిరిజన మహిళ ప్రమాదానికి కారణమైన సదరు వ్యక్తిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని, అదేవిధంగా గిరిజన మహిళకు తక్షణమే మెరుగైన వైద్యం అందించాలని, అంతేకాకుండా ఆ కుటుంబానికి ఆర్థిక చేయూత ఇవ్వాల్సిన బాధ్యత వారిపై ఉందని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అజ్మీరా రాములు, శివ, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

## చర్మ సంరక్షణకు ఎంతో మేలు చేసే కలబంద.. ఎలా వాడాలంటే..?

శరీర ఆరోగ్యంతో పాటు చర్మ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కూడా చాలా అవసరం. మెరిసే ఆరోగ్యకరమైన చర్మం కావాలని ప్రతి ఒక్కరు కోరుకుంటారు. దాని కోసం ఎన్నో రకాల ప్రయత్నాలు చేస్తూ ఉంటారు. ఖరీదైన బ్యూటీ ప్రొడక్ట్స్ ను వాడడంతో పాటు అనేక రకాల స్కిన్ కేర్ ఉత్పత్తులను కూడా వాడుతూ ఉంటారు. అయినప్పటికీ మనలో చాలా మంది అనేక రకాల చర్మ సమస్యలతో బాధపడుతూ ఉంటారు. ఆరోగ్యకరమైన, మెరిసే చర్మం కావాలనుకునే వారు ఖరీదైన ఉత్పత్తులను వాడడంతో పాటు ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవడం కూడా చాలా ముఖ్యం. మనం తీసుకునే ఆహారం కూడా మన చర్మ ఆరోగ్యంపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుంది. మన చర్మానికి మేలు చేసే ఆహారాలు అనేకం ఉన్నాయి. వాటిలో కలబంద రసం కూడా ఒకటి. చర్మాన్ని రక్షించడంలో, మెరిసే చర్మాన్ని అందించడంలో కలబంద రసం మనకు ఎంతో సహాయపడుతుంది. కలబంద రసం తీసుకోవడం వల్ల చర్మానికి కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి వైద్యులు తెలియజేస్తున్నారు.


## జిపిఓ మొగిలి నీ సస్పెండ్ చేస్తూ కలెక్టరు ఉత్తర్వులు




ఓదెల/ పెద్దపల్లి జనవరి 06(అక్షరం న్యూస్)

ఓదెల మండలంలో జిపిఓగా విధులు నిర్వహిస్తున్న సకినాల మొగిలిని సస్పెండ్ చేస్తూ మంగళవారంజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కీలక నిర్ణయం తీసుకున్నారు. ఓదెల తహశీల్దార్ కార్యాలయంలో జి.పి.ఓ.గా విధులు నిర్వహిస్తున్న సకినారపు మొగిలి విధులకు సరిగా హాజరు కాకపోవడం, అత్యవసర సందర్భాల్లో అందుబాటులో లేకపోవడం, అధికారిక ఫోన్ కాల్స్, సందేశాలకు స్పందించకపోవడం వంటి ఆరోపణలు రావడంతో సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నిర్లక్ష్య ధోరణి వల్ల గ్రామ పరిపాలన, క్షేత్రస్థాయి పనులు తీవ్రంగా ప్రభావితమయ్యాయని నివేదికలో పేర్కొన్నారు. క్రమశిక్షణా విచారణ పూర్తయ్యే వరకు ఆయనను సస్పెన్షన్‌లో కొనసాగించాలని ఆదేశించారు. సస్పెన్షన్ కాలంలో ప్రధాన కార్యాలయం విడిచి వెళ్లరాదని, నియమావళి ప్రకారం జీవన భృతి చెల్లిస్తామని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. ప్రభుత్వ ఉద్యోగులు విధుల పట్ల బాధ్యతగా ఉండాలనే సందేశాన్ని ఈ చర్య ద్వారా కలెక్టర్ ఇచ్చారు.

## మాజీ సర్పంచ్ ఓబుల.సీతా రామిరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ ధూపాటి భద్రరాజు



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి 6/ తల్లాడ (అక్షరం న్యూస్)

తల్లాడ మండల పరిధిలోని లక్ష్మపురం మాజీ గ్రామ సర్పంచ్ ఓబుల సీతారామిరెడ్డి మాతృమూర్తి రామ కోటమ్మ ఇటీవల అనారోగ్యం తో మృతి చెందారు. విషయం తెలుసుకొన్న మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ ధూపాటి భద్ర రాజు మంగళవారం లక్ష్మపురం గ్రామ లో ఇంటికి వెళ్ళి పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఓబుల. సీతారామి రెడ్డి, శీలం.ముత్త రెడ్డి, ఎక్కిరాల. సుదర్శన్

తదితరులు పాల్గొన్నారు.

## యాది మల్లేష్ ను పరామర్శించిన బీ ఆర్ ఎస్ నాయకులు



రాజన్న సిరిసిల్ల / ముస్తాబాద్ /జనవరి-06(అక్షరం న్యూస్)

ముస్తాబాద్ మండలం తెర్లుమద్ది గ్రామంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉల్లీ యాది మల్లేష్ ఆత్మమ్మ గత వారం రోజుల క్రితం మృతి చెందడం తో వారి కుటుంబాన్ని ముస్తాబాద్ మండల తెరాస నాయకులు మంగళవారం పరామర్శించారు. వారి కుటుంబం కు ప్రగాఢ సానుభూతి ని తెలిపారు. పరామర్శించిన వారిలోముస్తాబాద్ మండల మాజీ రైతు బంధు అధ్యక్షులు కల్వకుంట్ల గోపాల్ రావు, ముస్తాబాద్ మండల బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు భోంపెల్లి సురేందర్ రావు, మాజీ సెస్ డైరెక్టర్ కొమ్ము బాలయ్య, సర్పంచ్ బైతి దుర్గమ్మ నవీన్, ముస్తాబాద్ పట్టణ బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు ఏద్దండి నర్సింహా రెడ్డి,కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్,మాజీ ఏ ఎం సి వైస్ చైర్మన్ నాగుల శ్రీనివాస్, బీ ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు గడ్డ మీద రామచంద్రం, తదితరులు ఉన్నారు

## గండ్ర బాపురెడ్డి కి నివాళులు అర్పించిన టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి 6 (అక్షరం న్యూస్)

సత్తుపల్లి: పట్టణం లోని నేతాజీ రోడ్ నందు ప్రభాకర్ రెడ్డి మామగారైన గండ్ర బాపురెడ్డి ఇటీవల మరణించగా వారి చిత్రపటానికి ఘన నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి మువ్వా అభిమానులు పాల్గొన్నారు.



# సావిత్రీబాయి పూలే అవార్డు ప్రదానం



పెద్దపల్లి టౌన్ జనవరి 6 అక్షరం న్యూస్

గోదావరిఖని గంగా నగర్ ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం నిఖత్ ఫాతిమా గారికి ప్రతిష్ఠాత్మక సావిత్రీబాయి పూలే అవార్డు లభించింది. ఈ అవార్డును జిల్లా కలెక్టర్ అధికారికంగా ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి (డీఈఓ) మేడమ్, సంబంధిత అధికారులు మరియు జిల్లా యంత్రాంగ ప్రతినిధులు పాల్గొన్నారు. విద్యారంగంలో ఆమె చేసిన సేవలను గుర్తించి ఈ అవార్డును అందజేశారు.

మీకు కావాలంటే:

# రాజనీతి శాస్త్ర విభాగంలో లోకిని శ్రీనివాస్ కు డాక్టరేట్



కరీంనగర్/ చిగురుమామిడి/జనవరి 06(అక్షరం న్యూస్)

చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామానికి చెందిన లోకిని శ్రీనివాస్ కాకతీయ యూనివర్సిటీలో డాక్టరేట్ పొందాడు. ఖమ్మం జిల్లాలో గిరిజన మహిళ సాధికారత ఒక అధ్యాయనం అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను కాకతీయ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించినట్లు కాకతీయ యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్ కట్ల రాజేందర్ తెలిపారు. రాజనీతి శాస్త్ర విభాగం ప్రొఫెసర్ జి. వీరన్న పర్యవేక్షణలో పరిశోధన పూర్తి చేశాడు.అలాగే పలు జాతీయ, అంతర్జాతీయ సెమినార్ లో పాల్గొని పరిశోధన పత్రాలను సమర్పించారు. తెలంగాణ మలి దశ, ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో కేయూ జేఏసీ నిర్వహించిన మహా పాదయాత్రలో శ్రీనివాస్ కీలక పాత్ర పోషించాడు. శ్రీనివాస్ కు డాక్టరేట్ ప్రధానం పట్ల యూనివర్సిటీ ప్రొఫెసర్లు, గ్రామ సర్పంచ్ చింతపూల నరేందర్,గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

# ఇరుకు రోడ్లపై ట్రాఫిక్ అంతరాయం బైపాస్ రోడ్డు నిర్మాణం చేపడితేనే ప్రజా రవాణాకు మెరుగు



ఓదెల/ పెద్దపల్లి జనవరి 06(అక్షరం న్యూస్)

ప్రతిరోజు వందలాది వాహనాల ప్రయాణం ఇరుకు రోడ్లో ప్రజారావానాకు ఆటంకం అవస్థ పడుతున్న వాహనదారులు ప్రమాదాలు జరిగే అవకాశాలు బైపాస్ రోడ్డు నిర్మాణం చేపడితేనే ప్రయాణికుల కష్టాలు తీరేదిఓదెల మండలం పోత్కపల్లి గ్రామంలో ప్రధాన రహదారిపై రోజురోజుకీ ట్రాఫిక్ సమస్య తీవ్రతరమవుతోంది. గ్రామం మధ్యగా వెళ్లే ఈ రహదారి ఇరుకుగా ఉండటంతో పాటు బస్సులు, లారీలు, టిప్పర్లు, ట్రాక్టర్లు తరచూ సంచరించడం వల్ల వాహనాల రాకపోకలు అస్తవ్యస్తంగా మారుతున్నాయి. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళల్లో వాహనాలు నిలిచిపోవడం వల్ల ద్విచక్ర వాహనదారులు, ఆటోలు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.విద్యార్థులు పాఠశాలలకు చేరుకోవడంలో ఆలస్యం కావడం, రోగులు ఆసుపత్రులకు వెళ్లేందుకు ఇబ్బందులు పడటం, వ్యాపారులు తమ పనులు సకాలంలో నిర్వహించలేకపోవడం నిత్యకృత్యంగా మారింది. రహదారి పక్కన అక్రమ పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ లోపం కారణంగా ప్రమాదాల ముప్పు పెరుగుతోందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.కావున అధికారులు తక్షణమే స్పందించి రహదారి విస్తరణ, పార్కింగ్ క్రమబద్ధీకరణ, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని. అలా కాకుండా గ్రామానికి ఒక బైపాస్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. సమస్యకు శాశ్వత పరిష్కారం చూపితేనే గ్రామంలో సురక్షతమైన ప్రయాణం సాధ్యమవుతుందని వారు అభిప్రాయపడుతున్నారు.

# ఏజెన్సీ ప్రాంతాల్లో ఎస్సీల రిజర్వేషన్లపై అసెంబ్లీలో గళమెత్తా

## డాక్టర్ మార్షల్ దుర్గం నగేష్ డిమాండ్



జ్యోతి నగర్ ఎన్టిపిసి, జనవరి 6: పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

తెలంగాణ ఏజెన్సీ ప్రాంతాల్లో నివసిస్తున్న షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) హక్కులపై కొనసాగుతున్న అన్యాయాన్ని ప్రస్తుత శాసనసభ సమావేశాల్లో లేవనెత్తాలని ఏజెన్సీ ఎస్సీల హక్కుల పోరాట ఐక్య వేదిక రాష్ట్ర కన్వీనర్, సమతా సైనిక దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ మార్షల్ దుర్గం నగేష్ డిమాండ్ చేశారు.మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంతాల్లో ఎస్సీలకు దశాబ్దాలుగా రిజర్వేషన్లు అమలు చేయకపోవడం, నివాస, సాగు భూములపై హక్కులు నిరాకరించడం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొన్నారు. ఈ కారణంగా ఏజెన్సీ ఎస్సీలు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా మరింత వెనుకబాటుకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఏజెన్సీ ప్రాంతాలంటే గిరిజన ప్రాంతాలేనన్న పేరుతో అక్కడి ఎస్సీల ఉనికిని విస్మరించడం సరికాదన్నారు. తరతరాలుగా ఏజెన్సీల్లో నివసిస్తూ వ్యవసాయం, కూలి పనులపై ఆధారపడుతున్న ఎస్సీలకు భూమి హక్కులు లేకపోవడం వల్ల అభివృద్ధి ఫలాలు దక్కడం లేదని చెప్పారు.ప్రభుత్వం వెంటనే స్పందించి ఏజెన్సీ ఎస్సీలకు రాజకీయ రిజర్వేషన్లు, ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. లేనిపక్షంలో ఏజెన్సీ పరిధిలోని 18 నియోజకవర్గాల ఎమ్మెల్యేల నివాసాలను ముట్టడించే ఉద్యమానికి సిద్ధమవుతామని హెచ్చరించారు.ఈ అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో స్పష్టమైన సమాధానం ఇవ్వాలని కోరారు. ఏజెన్సీ ఎస్సీల సమస్యను పరిష్కరించకుండా సామాజిక న్యాయం, సమానత్వం సాధ్యం కాదని డాక్టర్ మార్షల్ దుర్గం నగేష్ స్పష్టం చేశారు.

# లెర్నింగ్ టెస్ట్‌లో పాస్ అయిన అభ్యర్థులకు హెల్మెంట్లు బహుకరించిహెల్మెంట్ వాడకంపై అవగాహన కల్పించిన జిల్లా రవాణా శాఖ అధికారి ధర్మపురి జగదీష్





ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి 6 (అక్షరం న్యూస్)

ప్రతి ద్వి చక్రం వాహన దారుడు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలని జిల్లా రవాణా శాఖ అధికారి ధర్మపురి జగదీష్ పేర్కొన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మంగళవారం జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో నూతనంగా డ్రైవింగ్ లైసెన్స్ కోసం లెర్నింగ్ లైసెన్స్ పరీక్షలను స్వయంగా జిల్లా రవాణాశాఖ అధికారి పర్యవేక్షంచారు. దానిలో భాగంగా ధర్మపురి జగదీష్ తనదైన శైలిలో తన మార్కును చూపించారు. లెర్నింగ్ లైసెన్స్ పాసైన అభ్యర్థులకు హెల్మెంట్లు బహుకరించి, హెల్మెట్ వాడకంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా రవాణా శాఖ అధికారి ధర్మపురి జగదీష్ మాట్లాడుతూ.. ప్రయాణాలు చేసేటప్పుడు కచ్చితంగా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనాలపై వెళ్లేటప్పుడు డ్రైవర్ తో పాటు వ్యక్తికి కూడా హెల్మెట్ ఎంతో అవసరం అన్నారు. ముఖ్యంగా మద్యం సేవించి నడిపేటప్పుడు ఏ మాత్రం కూడా వాహనాలు జోలికి వెళ్లకూడదన్నారు. మద్యం మానవుడులోని నరాల్లోనికి వెళ్లి నిద్ర వ్యవస్థకు వెళ్తుందని అలాంటప్పుడు నిద్రతోపాటు రాత్రి వాహనాలు వెలుగుల డబల్ గా కనిపించడంతో ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందన్నారు. మూల మలుపుల వద్ద ఓవర్టేక్ చేయవద్దని, అదేవిధంగా ఎప్పుడైనా ప్రమాదాలు జరిగి ఎవరైనా ప్రాణాపోయే స్థితిలో ఉంటే వారికి వెంటనే ప్రథమ చికిత్సతో పాటు 108, 101, 104, సమాచారం అందించి, వారి ప్రాణాలు కాపాడిన వారమవుతామన్నారు. అంతే కాకుండా ఆ కుటుంబాలకు వీధిన పడతాయని, వాటన్నిటిని గమనించి వాహనాలు నడపాలని సూచించారు. మన ప్రాణాలు కాపాడుకోవడంతో పాటు ఎదుటి వచ్చేవారి ప్రాణాలను కాపాడటానికి సహకరించాలన్నారు. అంతేగాకుండా దరఖాస్తుదారులు ఎవరు కూడా మధ్యవర్తులను దళారులను కానీ ఆశ్రయించి మోసపోకుండా నేరుగా పనులను జరిగించుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ స్వర్ణలత,సుమలత, కానిస్టేబుల్ రమేష్ , హెూంగార్డు ఖాదర్ బాబు , రవాణా శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో పంచాయతీల నిర్వహణ మెరుగుపడాలి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి





- ఎవ్రీ చైల్డ్ రీడ్స్ అమలుపై ఉపాధ్యాయులు దృష్టి సారించి, పిల్లలకు ఫోనెటిక్స్ తో పదాలు చదవడం నేర్పించాలి..
- రైతుల పంటలకు సరిపడే యూరియా జిల్లాలో అందుబాటులో ఉంది..
- ఇందిరమ్మ ఇళ్ల పనులను త్వరితగతిన పూర్తి
- చేసి, గృహ ప్రవేశాలకు సన్నద్ధం చేయాలి..
- వేంసూర్ మండల పరిధిలో అమలు అవుతున్న ప్రభుత్వ అభివృద్ధి, సంక్షమ కార్యక్రమాల స్థితిగతులపై అధికారులతో సమీక్షంచిన జిల్లా కలెక్టర్...

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 6 (అక్షరం న్యూస్)

జిల్లాలో గ్రామ పంచాయతీ ల నిర్వహణ మెరుగుపడాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.మంగళవారం వేంసూరు మండల కేంద్రంలోని తహసీల్దారు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, మండల పరిధిలో ప్రభుత్వ కార్యక్రమాల అమలుపై కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ తో కలిసి మండల అధికారులతో సమీక్షంచారు.భూ భారతి రెవెన్యూ దరఖాస్తుల పరిష్కారం, సాదాబైనామా పెండింగ్ అప్లికేషన్లు, కుల ధృవీకరణ ప్రతాలు, మీ సేవా సర్టిఫికేట్ లు, మండల విద్యాలయాలు, ఇందిరమ్మ ఇళ్ల పురోగతి, ఇజిఎస్ పనులు, రుణాల మంజూరు, యూరియా పంపిణీ, ప్రాథమిక వైద్యశాలలో మహిళ సాధారణ ప్రసవాల పెంపు, ఆర్‌బీ రోడ్ల మరమ్మత్తులు, రోడ్ భద్రతా ప్రమాణాలు, లేబర్ బడ్జెట్ ప్రతిపాదన పై కలెక్టర్ చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న గ్యారెంటీ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల సమగ్ర అభివృద్ధిలో ప్రజా ప్రతినిధులతో పాటు కార్యదర్శి పాత్ర అత్యంత కీలకమని

ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా పారదర్శకంగా విధులు నిర్వహించాలని అన్నారు. పంచాయతీ నిర్వహణ మెరుగు పడాలని, ప్రతి రోజు పారిశుద్ధ్య పనులు, చెత్త సేకరణ జరిగేలాగా పర్యవేక్షించాలని, గ్రామాల నిర్వహణ పనులకు ట్యాక్స్ లను సకాలంలో వసూలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు.రెండవ దశ ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలులో పదాలు చదివే సామర్థం ఉన్న పిల్లలు వ్యాఖ్యలు చదివేలా, అక్షరాలను చదివే పిల్లలు పదాలు చదివేలా సామర్థ్య పెంపుకు ఉపాధ్యాయులు

కృషి చేసే విధంగా మండల విద్య అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. ప్రతి రోజు ఒక గంట సమయం రీడింగ్ కోసం కేటాయించాలని, ఆంగ్ల భాష ఫోనెటిక్స్ బేసిక్ గా ఆ పదాన్ని ఆ శబ్దం ఎందుకు వస్తుందో ఫోనేటిక్స్ తో నేర్పించాలని తెలిపారు.

మండలంలో యూరియా పంపిణీ కి పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని, యూరియా కోసం రైతులు ఏ సమయంలో రావాలో వారికి ముందస్తుగానే సమాచారం అందిస్తూ కూపన్లు కూడా జారీ చేయాలని కలెక్టర్ తెలిపారు. రైతులు ఎవరు ప్రస్తుత అవసరానికి మించి యూరియా కొనుగోలు చేయకుండా అధికారులు అవగాహన కల్పించాలన్నారు.హౌసింగ్ శాఖ మంత్రివర్యులు ఖమ్మం జిల్లా నుంచి ఉన్నారని, రాష్ట్రంలో ప్రథమంగా మన జిల్లా పరిధిలో అత్యధికంగా ఇండ్ల నిర్మాణం పూర్తి చేసి గృహ ప్రవేశాలకు సిద్దం చేయాలని అన్నారు. వేంసూరు మండలంలో 616 ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన వాటిలో ఇండ్లు స్లాబ్ పూర్తి చేసుకొని ఉన్నాయని, గ్రామీణ ప్రాంత అభివృద్ధి లో భాగంగా 237 ఇండ్లకు రుణాలు కల్పించినట్లు తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో గర్బినులకు సాధారణ ప్రసవాలు పెంచే విధంగా వైద్యాధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు.అనంతరం మండల పలు శాఖ అధికారులతో కలెక్టర్ చర్చించి దిశానిర్దేశం చేశారు. కార్యక్రంలో వేంసూరు తహసీల్దారు జె. మానిక్ రాజ్, వివిధ శాఖల మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఈ ఆహారాలను చాలా ఆరోగ్యకరమైనవిగా భావిస్తారు.. కానీ ఇవి మనకు కీడు చేస్తాయి..!

మన దేశ వైవిధ్య సంస్కృతిలో ఆహారం కూడా ఒక భాగం. చిన్న చిన్న పచ్చళ్ల నుండి గొప్ప గొప్ప వంటకాలను ఎన్నో తయారు చేస్తూ ఉంటాం. అయితే మన ఆహారాల్లో కార్బోహైడ్రేట్స్ ఎక్కువగా, ప్రోటీన్లు తక్కువగా ఉంటాయి. అలాగే అనారోగ్యకరమైన కొవ్వులు కూడా ఎక్కువగా ఉంటాయి. అయితే ప్రస్తుత కాలంలో ఈ ధోరణి తగ్గిందనే చెప్పవచ్చు. రుచికరమైన, ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకునే దిశగా మనలో మార్పు వచ్చిందనే చెప్పవచ్చు. అయితే మనలో చాలా మంది ఆరోగ్యానికి మేలు చేస్తుందని చెప్పి అనారోగ్యకరమైన ఆహారాన్ని తీసుకుంటున్నారని వైద్యులు చెబుతున్నారు. ఆరోగ్యకరమైన ఆహారమే అయినప్పటికీ ఇది అన్ని వేళలా మన ఆరోగ్యానికి మేలు చేయదని వైద్యులు తెలియజేస్తున్నారు. ఆరోగ్యం మీద స్పృహతో మనలో చాలా మంది ఇప్పుడు మంచి ఆహారాన్ని తీసుకుంటున్నారు. దీంతో మార్కెట్ లో ఆరోగ్యకరమైనది అని చెప్పి హాని కలిగించే ఆహారాన్ని అమ్ముతున్నారు. కొన్ని సార్లు ఈ ఆహారం అనుకున్న దానికంటే కూడా మరీ అధ్వాన్నంగా ఉంటుందని కూడా నిపుణులు తెలియజేస్తున్నారు. ఆరోగ్యకరమైన ఆహారం పేరుతో మనం తీసుకుంటున్న అనారోగ్యకరమైన ఆహారాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

## సోయాచంక్స్..

మొక్క ఆధారిత ప్రోటీన్ లభించే ఆహారాల్లో సోయాచంక్స్ కూడా ఒకటి. దీనిలో ప్రోటీన్ ఎక్కువగా ఉంటుందన్న సంగతి మనకు తెలిసిందే. అయితే ప్రస్తుత కాలంలో సోయా చంక్స్ ప్రోటీన్ వనరుగా మార్కెట్ చేయబడడం లేదు. సోయా ఆధారిత ఆహారాలు మనకు మేలు చేసేవే అయినప్పటికీ సోయా చంక్స్ ను ఎక్కువగా ప్రాసెస్ చేస్తారు. టోఫు లేదా టెంపే వంటి వాటితో పోలిస్తే సోయాచంక్స్ తక్కువ ప్రోటీన్ ను, తక్కువ ఆరోగ్యప్రయోజనాలను కలిగి ఉంటాయి. పాలక్ పనీర్ ను ఇష్టపడని వారు ఉండరనే చెప్పవచ్చు. అధిక ప్రాధాన్యత కలిగిన వంటకాల్లో ఇది కూడా ఒకటి. అయితే పాలకూరలో ఆక్సలైట్లు ఉంటాయి.

# కోడిపందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు

- చైనా మాంజా విక్రయించిన, వినియోగించిన చర్యలు..
- ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్/ జనవరి 6 (అక్షరం న్యూస్)

కోడి పందేలు నిర్వహించడం చట్టరీత్యా నేరమని.. చట్టాన్ని ఉల్లంఘించి ఎవరైనా కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ హెచ్చరించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా కోడి పందేలు జరగకుండా తీసుకుంటున్న చర్యలలో భాగంగా గతంలో కోడిపందేలు, పేకాట స్థావరాలు నిర్వహించిన వారిని బైండోవర్ చేయాలని, అదేవిదంగా కౌన్సిలింగ్ నిర్వహించాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు. టాస్క్ ఫోర్స్, నిఘా విభాగాలు ఎప్పటికప్పుడు సమాచారం సేకరించి కోడిపందాలను కట్టడి చేయాలని ఆదేశించారు.

చైనా మాంజా విక్రయించిన, వినియోగించిన చర్యలు..

పక్షులతో పాటు, ప్రజలకు ప్రమాదకరంగా మారిన చైనా మాంజాను ఎవరైనా విక్రయించిన, వినియోగించిన వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తూ చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. సంక్రాతి పండుగ సమిపిస్తున్న వేళ యువత గాలి పటాలను ఎగురవేసేందుకు సిద్ధమవుతున్న తరుణంలో యువత అధికంగా చైనా మాంజా ఉపయోగించి గాలి పటాలను ఎగుర వేయడం ఆసక్తి కనబరుస్తారు. కాని యువత వినియోగించే చైనా మాంజా ( సింథటిక్ దారం, గాజు పొడి) చాలా ప్రమాదకమని, ఈ దారాన్ని ఉపయోగించడం ద్వారా పక్షల గొంతు, రెక్కలు తెగిపోవడం, మనుషలకు గాయాలు కావడం జరుగుతుంది.ఎవరైనా చైనా మాంజా విక్రయించిన వినియోగించిన జైలు శిక్ష పడే అవకాశం ఉందన్నారు. చట్టవిరుద్ధమైన చైనా మాంజా నియంత్రణ కై ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఎవరైనా చైనా మాంజా విక్రయాలకు పాల్పడితే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు.

# తెలుగు తెరపై సంక్రాంతి సందడి

### ఏకంగా ఐదు తెలుగు, రెండు డబ్బింగ్ సినిమాల విడుదల

### 7న మూవీ ట్రైలర్ల విడుదలకు సన్నాహాలు

సంక్రాంతి సీజన్ వచ్చిందంటే టాలీవుడ్‌లో పోటీ మామూలుగా ఉండదు. ఈసారి ఆ పోటీ మరింత హాట్‌గా మారింది. మార్కెట్ ఉన్న స్టార్ హీరోలతో పాటు పరభాషా హీరోలు కూడా రంగంలోకి దిగుతుండటంతో థియేటర్లు సందడితో నిండబోతున్నాయి. జనవరి 9 నుంచి 14 మధ్య ఐదు భారీ సినిమాలు విడుదలకు సిద్ధమవుతుండగా, వాటి ప్రమోషన్లు కూడా అదే స్థాయిలో జోరుగా సాగుతున్నాయి. విజయ్, శివకార్తికేయన్ వంటి స్టార్ హీరోల సినిమాలు పక్క భాషల్లో విడుదలవుతుండగా, తెలుగులో 'ది రాజా సాబ్', 'మన శంకర వరప్రసాద్ గారు', 'భర్త మహాశయులకు విజ్ఞప్తి', 'అనగనగా ఒక రాజు', 'నారీ నారీ నడుమ మురారి' వంటి చిత్రాలు సంక్రాంతి బరిలో నిలిచాయి. ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించేందుకు ట్రైలర్లు, సాంగ్స్, గ్రాండ్ ఈవెంట్స్‌తో మేకర్స్ గట్టి ఎ÷-లాన్ చేస్తున్నారు. ఈ క్రమంలో జనవరి 7వ తేదీ టాలీవుడ్ క్యాలెండర్‌లో ప్రత్యేక రోజుగా మారింది. ఒకే రోజున నాలుగు పెద్ద ఈవెంట్లు జరగనున్నాయి. ఇది ప్రస్తుతం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ప్రమోషన్లలో భాగంగా రెండు ట్రైలర్ లాంచ్ ఈవెంట్స్, ఒక భారీ ప్రీ రిలీజ్ ఈవెంట్, మరో ప్రమోషనల్ ఈవెంట్ ఒకే రోజున ఎ÷-లాన్ చేయడం ఆసక్తికరంగా మారింది. మెగాస్టార్ చిరంజీవి నటించిన 'మన శంకర వరప్రసాద్ గారు' చిత్రానికి జనవరి 7న హైదరాబాద్‌లో ఘనంగా ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించనున్నట్లు చిత్ర బృందం ప్రకటించింది. దీనికి 'మెగా విక్టరీ ప్రీ రిలీజ్ ఈవెంట్' అనే టైటిల్ పెట్టారు. వేదిక వివరాలు ఇంకా వెల్లడించకపోయినా, ఈ కార్యక్రమంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. అదే రోజు సాయంత్రం 4.05 గంటలకు రవితేజ హీరోగా నటించిన 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' ట్రైలర్ లాంచ్ ఈవెంట్ జరగనుంది. అలాగే జనవరి 7 సాయంత్రం 6.04 గంటలకు నవీన్ పోలిశెట్టి నటించిన 'అనగనగా ఒక రాజు' ట్రైలర్ విడుదల కార్యక్రమం ప్లాన్ చేశారు. అంతేకాదు, ప్రభాస్ నటించిన 'ది రాజా సాబ్' సినిమా నుంచి కూడా అదే రోజు మరో ప్రమోషనల్ ఈవెంట్ ఉండొచ్చన్న ప్రచారం వినిపిస్తోంది. ఇలా ఒకే రోజున, అది కూడా కేవలం రెండు గంటల వ్యవధిలో రెండు ట్రైలర్ లాంచ్‌లు జరగడం, దానికి తోడు మెగా ప్రీ రిలీజ్ ఈవెంట్ ఉండటం ఇండస్ట్రీలో చర్చకు దారి తీస్తోంది. సంక్రాంతి బాక్సాఫీస్ పోటీలో ఎవరి వ్యూహం ఫలిస్తుందో, ఏ సినిమా జనాలను ఎక్కువగా ఆకట్టుకుంటుందో చూడాలి. జనవరి 7 తర్వాత టాలీవుడ్ హీట్ మరింత పెరగడం ఖాయమనే మాట వినిపిస్తోంది.

# ప్యారిస్ లే గ్రాండ్ థియేటర్‌లో వారణాసి టీజర్ ప్రదర్శన

రాజమౌళి దర్శకత్వంలో మహేశ్ బాబు హీరోగా రానున్న చిత్రం 'వారణాసి' కోసం ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ చిత్రం తాజాగా సరికొత్త రికార్డును తన ఖాతాలో వేసుకుంది. జనవరి 5న ఈ సినిమా టైటిల్ టీజర్‌ను పారిస్‌లోని లే గ్రాండ్ రెక్స్ థియేటర్‌లో ప్రదర్శించారు. ఇంటర్నేషనల్ ఆడియన్స్ నుంచి ఆ వీడియోకు మంచి స్పందన వచ్చింది. ఈ విషయం తెలుపుతూ లే గ్రాండ్ రెక్స్ తన అధికారిక సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టింది. దీంతో అక్కడ ప్రదర్శించిన తొలి భారతీయ సినిమా గ్లింప్స్‌గా 'వారణాసి' రికార్డు నెలకొల్పింది. ఇది ఇండియన్ సినిమాకు గొప్ప గుర్తింపు అని అభిమానులు భావిస్తున్నారు. గతంలో రజనీకాంత్ 'కబాలి', ప్రభాస్ 'బాహుబలి 2', 'సాహో' చిత్రాలను ఈ థియేటర్‌లో ప్రదర్శించారు. అయితే విడుదలకు ముందే భారీ స్థాయిలో గ్లింప్స్ లాంఛ్ ఈవెంట్ జరగడం ఇదే తొలిసారి కావడం విశేషం. యాక్షన్ అడ్వెంచర్ మూవీగా 'వారణాసి' సిద్ధమవుతోంది. ఇందులో మహేశ్‌బాబు 'రుద్ర' పాత్రలో నటిస్తోన్న విషయం తెలిసిందే. ఈ పవర్‌ఫుల్ పాత్ర కోసం ఆయన ప్రాచీన భారత యుద్ధ కళ కలరిపయట్టు నేర్చుకున్నారు. ఇందులో కొన్ని సన్నివేశాల్లో ఆయన రాముడిగానూ కనిపించనున్నారు. మందాకిని పాత్రలో ప్రియాంక చోప్రా, కుంభ పాత్రలో మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ నటిస్తున్నారు. ఐమ్యాక్స్ వెర్షన్‌లోనూ రూపొందుతున్న ఈ సినిమా 2027 వేసవిలో విడుదల కానుంది. ఈ చిత్రాన్ని 120 దేశాల్లో రిలీజ్ చేయాలని రాజమౌళి ప్లాన్ చేస్తున్నారు. ఈ చిత్రం 2027 ఏప్రిల్ 9న విడుదల కానున్నట్లు రెండు రోజులుగా ప్రచారం జరుగుతోంది. దీనిపై అధికారిక సమాచారం కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు.

# చరిత్రలో నిలిచిపోయేలా సిపిఐ సభ






- 20న జాతీయ స్థాయి సెమినార్..
- 12న కవి సమ్మేళనం
- బహిరంగ సభకు హాజరుకానున్న ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి, డి. రాజా
- ర్యాలీలు, సభలు, సమావేశాలతో విస్తృత ప్రచారం
- ఆహ్వాన సంఘ కార్యదర్శి భాగం

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 6 (అక్షరం న్యూస్)

ఖమ్మం చరిత్రలో నిలిచిపోయేలా సిపిఐ

శతాబ్ది ఉత్సవాల ముగింపు సభ జనవరి 18న నిర్వహిస్తున్నట్లు సిపిఐ జాతీయ సమితి -సభ్యులు, శతాబ్ది ఉత్సవాల ఆహ్వాన సంఘ కార్యదర్శి బాగం హేమంతరావు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంతో పాటు దక్షణాది రాష్ట్రాల నుంచి -లక్షలాది మంది ప్రజలు హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు. మంగళవారం సిపిఐ కార్యాలయంలో ఏపూరి లతాదేవి అధ్యక్షతన జరిగిన -సమావేశంలో హేమంతరావు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో జాతీయ స్థాయి సభ జరగడం ఇదే మొదటిసారి అని వందేళ్ల సిపిఐ సమర చరితను నేటి తరానికి తెలియజేయడంతో పాటు సమకాలిన రాజకీయ పరిస్థితులు, మతోన్మాద ప్రమాదం, పెరుగుతున్న ఆర్థిక అసమానతలు -తదితర విషయాలను నేటి తరానికి తెలియజేసి భవిష్యత్తు పోరాటాలకు కార్యోన్ముఖులను చేసేందుకు ఈ సభ దోహదపడుతుందన్నారు.ఖమ్మం ఎస్ఆర్అండ్బిజిఎన్ఆర్ కళాశాల మైదానంలో జరిగే ఈ సభకు అన్ని రాష్ట్రాల నుంచి సిపిఐ నాయకులు హాజరుకానున్నట్లు ఆయన -తెలిపారు. జనవరి 19 నుంచి 21 వరకు జాతీయ కౌన్సిల్ సమావేశాలు ఖమ్మం సప్తపది ఫంక్షన్హాల్లో జరుగుతాయన్నారు. 18న బహిరంగ -సభ సందర్భంగా స్థానిక పెవిలియన్ మైదానం నుంచి 15వేల జనసేవాదళ్ కార్యకర్తలు కవాతు చేస్తారని వీరితో పాటు కళాకారులు వృత్తి సంఘాలకు ప్రాతినిథ్యంవహిస్తూ ప్రజా సంఘాల కార్యకర్తలు ఆయా వృత్తుల వేషధారణలతో పాల్గొంటారని హేమంతరావు తెలిపారు. శతాబ్ది -ఉత్సవాల ముగింపు సందర్భంగా జనవరి 18న జరిగే సభ జయప్రదం కోరుతూ ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా విస్తృత ప్రచారం నిర్వహించినట్లు =ఆయన తెలిపారు. కరపత్రాలు, పోస్టర్లు, జీపుజాతాల ద్వారా ప్రచారం జరిగిందన్నారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలలో గడిచిన నాలుగు రోజులుగా జీపుజాతాలు నిర్వహించామని ఎనిమిదిన అన్ని మండలాల్లో మోటార్ సైకిల్ ర్యాలీలు జరుగుతాయని తొమ్మిదిన జిల్లా కేంద్రం ఖమ్మంలో భారీ మోటార్ సైకిల్ ర్యాలీ ఉంటుందన్నారు. 10 నుంచి 14 వరకు కళారూపాల ప్రదర్శనలు ఉంటాయని ఆయన -తెలిపారు.

20న జాతీయ స్థాయి సెమినార్ ..

ఖమ్మంలో జనవరి 20న జాతీయ స్థాయి సెమినార్ నిర్వహించడం జరుగుతుందని ఈ సెమినార్కు అన్ని వామపక్షల జాతీయ నాయకులు హాజరుకానున్నారని హేమంతరావు తెలిపారు. సిపిఐ జాతీయ కార్యదర్శి డి. రాజా, సిపిఎం జాతీయ కార్యదర్శి ఎంఏ బేబి, వామపక్షల నేతలు -దీపాంకర్ భట్టాచార్య తదితరులు పాల్గొననున్నారని ఆయన తెలిపారు. భారతదేశంలో వామపక్ష ఉద్యమం ఎదుర్కొంటున్న సవాళ్లు అనే -అంశంపై జాతీయ స్థాయి సెమినార్ జరుగుతుందన్నారు..

12న కవి సమ్మేళనం ..

సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభను పురస్కరించుకుని జనవరి 12న స్థానిక డిపిఆర్సి భవనంలో కవి సమ్మేళనం నిర్వహించనున్నట్లు హేమంతరావు తెలిపారు. ఈ కవి సమ్మేళనానికి ప్రముఖ కవులు సుద్దాల అశోక్ తేజ, విఎల్ తో పాటు అభ్యుదయ కవులు ఖమ్మం జిల్లాకు చెందిన కవులందరిని ఆహ్వానించినట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే వందేళ్ల కమ్యూనిస్టు ఉద్యమానికి సంబంధించి రచనలను సేకరించడం జరిగిందని తెలిపారు. ప్రత్యేక కవితల సంకలనాన్ని విడుదల చేయనున్నట్లు ఆయన తెలిపారు. జనవరి 17న జాతీ య స్థాయి ఎడ్యుకేషన్ సబ్ కమిటీ సమావేశం అంతకు ముందు ప్రత్యేక కళారూపాల ప్రదర్శన జరుగుతుందని హేమంతరావు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి, వివిధ ప్రజా సంఘాల బాధ్యులు, ఆహ్వాన సంఘ విభాగాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ పోరులో హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీల్లో ఎగిరేది కాంగ్రెస్ జెండానే



- కాంగ్రెస్ పార్టీ హుజరబాద్ నియోజకవర్గం ఇంచార్జ్.

ప్రణవ్..

- గతానికంటే భిన్నంగా పట్టణాల అభివృద్ధి.
- రాష్టంలోనే టాప్ మున్సిపాలిటీలుగా హుజురాబాద్,జమ్మికుంట.
- పట్టణాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవలే నిధుల కేటాయింపు..

కరీంనగర్/హుజురాబాద్/జమ్మికుంట/జనవరి 06/అక్షరం న్యూస్:

పట్టణాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తూ,వాటి అభివృద్ధికి నిధులు కేటాయిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళ్తుందని,హుజురాబాద్,జమ్మికుంట మున్సిపాలిటీలలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని దానికి అనుగుణంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కృషి చేయాలని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.మంగళవారం నాడు హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో,జమ్మికుంట పట్టణంలోని వినాయక గార్డెన్స్ లో ప్రణవ్ అధ్యక్షతన హుజురాబాద్,జమ్మికుంట పట్టణ నాయకులతో సమీక్ష సమావేశాన్ని,ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై కార్యకర్తలకు,నాయకులకు దిశానిర్దేశం చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ హుజురాబాద్,జమ్మికుంట పట్టణాల్లో పెరిగిన జనాభాకు అనుగుణంగా ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని మేజర్,నగర పంచాయతీ నుండి మున్సిపాలిటీగా ఎదిగిందని,వార్డుల్లో నెలకొన్న సమస్యలపై గతంలో అనేక ఫిర్యాదులు వచ్చాయని వాటి సమస్యల పరిష్కారానికి ఎస్డిఎఫ్ నిధుల నుండి కొంత నిధులు వెచ్చించామని ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మున్సిపాలిటీలకు 15 కోట్లు కేటాయించగా దాంట్లో హుజురాబాద్,జమ్మికుంట ఉండడం రెండు మున్సిపాలిటీలకు కలిపి 30 కోట్లు ఇవ్వడం హర్షణీయమని,ఆ నిధుల్లో భాగంగా పట్టణంలో ఉన్న అనేక సమస్యలకు మాస్టర్ ప్లాన్ రూపొందించామని తెలిపారు.దాంతో పాటు జమ్మికుంట,హుజురాబాద్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రులకు చెరొక 15 లక్షలు మొత్తం 30 లక్షల నిధుల కేటాయింపు లాంటి పనులు శరవేగంగా పూర్తి చేశామని తెలిపారు.

బీజేపీ,బీఆర్ఎస్ పార్టీలకు ఆర్భాటం ఎక్కువ అభివృద్ధి తక్కువ..ప్రణవ్‌లి

పట్టణాల్లో పేరుకుపోయిన సమస్యలకు ప్రధాన కారణం బీఆర్ఎస్,బీజేపీ పార్టీలేనని ఆర్భాటం తప్ప అభివృద్ధికి నిధులు కేటాయించలేదని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో ఆ రెండు పార్టీలకు కర్రు కాల్చి వాత పెట్టాలని,మొన్నటి అసెంబ్లీ సాక్షగా కనీసం సభా మర్యాదలు పాటించని కౌశిక్ రెడ్డి ఇక్కడ వారి అభ్యర్థులు మున్సిపాలిటీల్లో ఏం పాటిస్తారని ప్రశ్నించారు?2 ఎంపీలు,ఎమ్మెల్యే కలిసికట్టుగా చీకటి ఒప్పందంలో పనిచేసినా గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కొనసాగించిన విజయదుందుభినే మున్సిపాలిటీలో కొనసాగుతుందని,వార్డుల అభివృద్ధితో పాటు రెండు మున్సిపాలిటీల అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని తెలిపారు.ప్రభుత్వం అందిస్తున్న సంక్షమ పథకాలు,ప్రభుత్వం కేటాయించిన నిధులు ప్రజల్లోకి బలంగా తీస్కుళ్లాలని నాయకులను,కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్,జమ్మికుంట పట్టణ అధ్యక్షులు,సీనియర్ నాయకులు,మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల అధ్యక్షులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609